కర్నూలు | నంద్యాల
వార్త
10 ఆగస్టు , 2023 గురువారం పేజీలు 4

# వైయస్ఆర్ కళ్యాణమస్తు షాదితోఫా కింద నిధులు విడుదల

**- రూ.8,35,95,000 982 మంది జంటలకు పంపిని**

**నంద్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త:**



నూతనంగా వివాహం చేసుకున్న పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైయస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్ఆర్ షాధితోఫా పథకాల కింద నంద్యాల జిల్లాలో మూడవ విడతలో అర్హులైన 982 మంది జంటలకు రూ.8,35,95,000 జమచేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లె క్యాంపుకార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి విడియోకాన్ఫరెన్స్ హాల్లో జూన్ త్రైమాషికంలో వివాహం చేసుకున్న జంటలకు ఆర్థికసాయాన్ని బటన్నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమచేశారు. నంద్యాల కలెక్టరేట్ విడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టరు డా.మనజీర్జిలాని సమూన్, జడ్పి చైర్మన్ యర్రబోతుల పాపిరెడ్డి, మార్క్ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు అబిబుల్లా, హస్తకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, ఎపీస్టేట్ ఇరిగేషన్ చైర్ పర్సన్ గిరిజ, ఏపీఎస్పిడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీదర్రెడ్డి లబ్దిదారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో పెళ్లి చేసుకున్నవారికి ఈనిధులను నేరుగా పెళ్లికూతుళ్ళ తల్లుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. బనాగానపల్లె 174 మందికి, ఆళ్లగడ్డ 127 మంది జంటలకు, నందికొట్కూరు 194 మంది జంటలకు, డోన్ 133 మంది జంటలకు, నంద్యాలో 161 మంది జంటలకు, పాణ్యంలో 64 మందికి, శ్రీశైలంలో 129 మందికి పంపిణి చేశారు. పెళ్లి అయిన జంటలు ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



# ఇదెక్కడి మట్టి దోపిడి సారూ..!

**: యదేచ్ఛగా సాగుతున్న ఎర్రమట్టి మాఫియా దందా**
**: ముడుపుల మాయలో అధికారగణాలు**
**: అనుమతులంటూ బుకాయింపులు..**
**: నివారించే అధికారులే లేరా..!**

**ప్యాపిలి ఆగస్టు9(ప్రభాతవార్త):** మానవుని ఆత్యాశ ప్రకృతిలో సహజ వనరులను నాశనం చేస్తోంది. ప్రకృతి వైపరీత్యాల నివారణకు తోడ్పాటు అందించే కోండలను అక్రమంగా పిండి చేసేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండనే కోండలను సైతం తవ్వి ధనసంపదగా మార్చుకుంటున్నారు. ప్రకృతి వనరులను కాపాడాల్సిన అధికారులు సైతం తామేమి తక్కువ కానదన్నట్లు అక్రమార్కులతో చేతులు కలిపి అందినంత మేరకు దండుకుంటున్నారు. మానవ వినాశనానికి కారణభూతంగా మారుతున్నారు. అక్రమాలను అరికట్టాల్సి న బాధ్యతలు ఉన్న అధికారులు, పాలకులు కూడ అక్రమార్కులకు అండగా నిలవడం దారుణం. ప్రజలందరికి ఉపయోగ పడాల్సి న మట్టిని కూడ ఖరీదుగా మార్చివేస్తున్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండలం లోని పలు గ్రామాల పరిధిలోని ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. మండల కేంద్రమైన ప్యాపిలి, హుసేనాపురం, మెట్టుపల్లె, పిఆర్.పల్లె, వెంగళాంపల్లె, రాచర్ల, గుడిపాడు, ఏనుగుమర్రి తదితర గ్రామాలలో ఖనిజ సంపదను అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండ యదేచ్ఛగా తరలించి భారీస్థాయిలో సోమ్ములను చేసుకుంటున్నారు. మైనింగ్శాఖ అనుమతులు....

2లో

# మోగిన విద్యుత్ కార్మికుల.. సమ్మె సైరన్..!

- వినియోగదారులు హైరాన్..
- డిమాండ్ల పరిష్కారం కోసం విధుల బహిష్కరణ..
- ఇప్పటికే వర్క్ టు రూల్ పాటిస్తున్న విద్యుత్ ఉద్యోగులు..
- చీకట్లో కాలం గడపాల్సిందేనా..
- ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం సాగిస్తామన్న విద్యుత్ జేఏసీ

**"ప్రజలకు చీకటి రోజులు రాబోతున్నాయి.. విద్యుత్ ఉద్యోగులు బంద్కు వెళ్తున్నారు.. ఇప్పటికే వారు సమ్మె సైరన్ మోగించారు.. తమ డిమాండ్ల సాధన కోసం గత కొన్ని రోజులు నుంచి విద్యుత్ అధికారులు, ఉద్యోగులు 'వర్క్ టు రూల్'ను పాటిస్తున్నారు.. దీనిని ప్రభుత్వం సీరియస్గా తీసుకోలేదు.. కనీసం విద్యుత్ ఉద్యోగుల పట్ల శ్రద్ధ కూడా పెట్టలేదు.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో సమ్మె చేస్తామని విద్యుత్ ఉద్యోగులు నోటీసును కూడా జారీ చేసారు.. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులతో చర్చలు జరిపింది.. అవి కాస్తా విఫలమయ్యాయి.. దీంతో బుధవారం అర్థరాత్రి నుంచే పూర్తి స్థాయిలో సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించేసారు"..**

కోసిగి, ప్రభాతవార్త :




విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమ్మె సైరన్ మోగింది.. ఇక కరెంట్ కష్టాలు ప్రజలు భరించాల్సిందే.. ఇప్పటి వరకు ఉద్యోగులు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పని చేసారు.. వర్క్ టు రూల్ తరువాత ఎక్కడైన కరెంట్ పోయినా, లేక ఫీజులు కాలిపోయినా, ట్రాన్స్ ఫార్మర్లో లోపాలు ఏర్పడినా పట్టించుకోలేదు.. అయినా ప్రభుత్వంలో చలనం రాలేదు.. దీంతో బుధవారం అర్థరాత్రి నుంచి సమ్మెకు వెళ్తున్నారు.. ఇక జిల్లా ప్రజలు చీకట్లో మగ్గి పోవల్సిందే .. లేదా ప్రైవేట్ ఎలక్ట్రిషన్లతో పనులు చేయించుకోవాల్సిందే.. ముఖ్యంగా విద్యుత్ ఉద్యోగుల సమ్మె అంటే సాధారణ విషయం కాదు.. పది నిమిషాలు కరెంటు పోతేనే ఇంట్లో గానీ, బయట గానీ ఉండలేము.. అలాంటిది ఏకంగా విద్యుత్ సరఫరాను అందించే ఉద్యోగులే సమ్మెలోకి వెళ్లితే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలిగినా చెప్పలేని స్థితి ఏర్పడుతుంది.. దీనికి తోడు ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో కరెంట్ లేకపోతే చీకట్లోనే ఉండాల్సి వస్తుంది.. ఎక్కడైన ట్రాన్స్ ఫార్మర్లో అధిక విద్యుత్ లోడ్తో ఫీజులు పోతే ఇక ఇళ్లల్లో తల మాడిపోతుంది..కనీసం ఫ్యాన్లు కూడా తిరగవు.. ఛార్జింగ్ ఉండదు కాబట్టి ఇన్వర్టర్లు కూడా పనిచేయవు..ఈలాంటి క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుంది..

● వివరాలు 2లో

# పేదల ఇళ్ళను బలవంతంగా ఖాళీచేస్తే... ఎక్కడ ఉంటారు? ఎక్కడ తింటారు?

**- కలెక్టరు గారు స్పందించండి భూమా బ్రహ్మనందరెడ్డి**

**నంద్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె హైవే పక్కనున్న పేదలకు పునరావాసం కల్పించి ఖాళీ చేయించాలని వారు ఎక్కడ ఉంటారు, ఎక్కడ తింటారు అంటూ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి ప్రశ్నించారు. బుధవారం బొమ్మలసత్రం ప్రాంతంలో ఉన్న ఖాళీ చేయాలన్న ఇళ్ళను ఎలా ఖాళీ చేయిస్తారంటూ ప్రశ్నించారు. ఎన్నోసంవత్సరాలుగా చుట్టుపక్కల పనులుచేసుకుంటూ రోడ్డుపక్కన నివాసం ఉంటున్న పేదలను బలవంతంగా ఖాళీచేస్తే వారు ఎక్కడ ఉంటారు. ఎక్కడ తింటారంటూ జిల్లా కలెక్టరు న్యాయం చేయాలని ఆయన కోరారు. రోడ్డు వెంబడి నివసిస్తున్న పేదల దగ్గరకు అధికారులు వెళ్లి తాము అక్రమణ దారులమని ఖాళీ చేయిస్తే కోర్టుకు వెళ్ళమని ఒక లెటర్ తాయారుచేసి పేదలతో బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని ఈచర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేదలను ఇబ్బంది పెడితే వారి పక్షాన నిలబడి పోరాడతామని జిల్లా కలెక్టరు స్పందించి పేదలకు న్యాయం చేయాలని భూమా బ్రహ్మనందరెడ్డి కోరారు. కార్యక్రమంలో మంజుల సుబ్బరాయుడు, జయప్రకాష్, మారం వినయ్కుమార్, మంచాల విజయ భాస్కర్రెడ్డి, రాంపల్లె రామిరెడ్డి, సతీష్కుమార్, హరిబాబు, బోగేశ్వర్రెడ్డి, నాయుడు, జగదీష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రావణం.. గ్రీష్మం..!

- మండిపోతున్న ఎండలు..మబ్బ పెడుతున్న మబ్బులు..
- ప్రతి ఊరులో 37 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు..
- ఎండుతున్న పంటలు, రైతులు గగ్గోలు..
- గణనీయంగా తగ్గిన వర్షపాతం..

**శ్రావణ మాసం అనగానే నల్లని మేఘాలు..చల్లని గాలులు, తడిసి ముద్దయే జడి వానలు.. నీటి మడుగులతో వరిచేలు గుర్తొస్తాయి.. కానీ ఈ శ్రావణంలో మాత్రం గ్రీష్మాన్ని(ఎండలను) గుర్తు చేస్తోంది.. వానలు మాట ఎలా ఉన్నా మండుతున్న ఎండలతో ప్రజలు ఆపసోపాలు పడుతున్నారు.. గత నాలుగు రోజుల నుంచి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఒకే విధంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తెలుస్తోంది.. బుధవారం సైతం ఇదే ఒరవడి కొనసాగింది.. ఎర్రని ఎండను తట్టుకోలేక జనం బయటికి రావడం మానేశారు.. మధ్యాహ్నం ఒంటి గంటకే దుకాణాలు మూత పడు తున్నాయి.. దుకాణాదారులు ఉపశమనం కోసం మధ్యాహ్నం అంగళ్లను మూసి ఇళ్లల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.. ఇక ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో చెమటలతో అల్లాడుతు న్నారు.. శీతల పానీయాల దుకాణాలకు మరోమారు గిరాకీలు వస్తున్నాయి.. ఎండకాలం వెళ్లిన కేవలం రెండు వారాలు మాత్రమే చల్లబడగా తిరిగి ఎప్పటిలాగానే ఎండలు మండిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు..**

**కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త :**




వర్షాలు బాగా తక్కువ: శ్రావణంలో భారీ వర్షా లు కురవడం సహజం.. కానీ ఈ సారి రుతువు ఆరంభం లోనే మాత్రమే కురిసిన వర్షాలు, మేఘాలు మళ్లీ ఎక్కడా కూడ కనబడ లేదు.. తెలంగాణా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలను ముంచేసిన వానలు సైతం కోస్తా ప్రాంతాన్ని రాయలసీమను పలకరించలేదు.. దీంతో ఎండలు కొనసాగుతూనే ఉన్నాయి.. జూన్ నెల 1వ తేది నుంచి ఆగస్టు 9వ తేది వరకు కర్నూలు జిల్లాలో సాధారణ వర్షపాతం మాత్రమే కురిసింది..అంతేకాక గత వారం రోజుల క్రితం కురిసిన వానలు కేవలం ముసురుగా కురిసాయి..అంతేగానీ భూమి లోపలి భాగం కూడా తడవని పరిస్థితి ఏర్పడింది..

**అనారోగ్యాలు:** విపరీతమైన వాతావరణ మార్పులతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు.. విష జ్వరాలు, కళ్ల కలకలు, ఇతర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు.. వర్షాలు, ఆ వెంటనే తీవ్ర ఎండలు ప్రజల ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి..

**ఎండుతున్న నారుమళ్లు:** ఎండ తీవ్రతలకు నారుమడులో నీరు ఆవిరి అవుతుండడంతో నారుమడులు ఎండుతున్నాయి..మెట్ట ప్రాంతంలో ఇప్పుడిప్పుడే వరి నాట్లు పడుతున్నాయి.. సాగునీరు నడకలోనే ఆవిరి అవుతుండడంత పూర్తి స్థాయిలో మడులు చేరడం లేదు.. వరినాట్లు సైతం ఎండ దెబ్బకు ఎండుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు..

# ప్రజలందరి సంక్షేమమే జగనన్న లక్ష్యం..

**- శిరుగాపురంలో గడప గడపకు మన ప్రభుత్వం**
**- మంత్రి జయరాంకు ఘనస్వాగతం పలికిన ప్రజలు**



**హాలహర్వి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

ప్రజలందరి సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ మోహన్రెడ్డి లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతకుంట-2 సచివాలయం శిరుగాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రి గుమ్మనూరు జయరాంకు భారీ బాణాసంచాతో పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హత ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కొంతమంది రైతులు తమకు వైఎస్సార్ ఉచిత పంటల భీమా నగదు జమ కాలేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన మంత్రి జయరాం మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్లో కంది, మొక్కజొన్న, మిరప తదితర పంటలకు వైఎస్సార్ ఉచిత పంటల భీమా మంజూరు చేయడం జరిగిందన్నారు. కంప్యూటర్ సాంకేతిక లోపాల వల్ల కొంతమంది రైతులకు పంటల భీమా అందలేదన్నారు. సిఎం జగన్మోహన్రెడ్డి నాలుగేళ్ల పాలనలో 95శాతంపైగా హామీలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు అధికారం కోసం ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెట్టికంటెమ్మ, జడ్పిటిసి సభ్యుడు లింగప్ప, చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, వైసిపి మండల కన్వినర్లు భీమప్ప చౌదరి, చింతకుంట సర్పంచ్ సద్దాంహుస్సేన్, వైస్ ఎంపిపి నాగేష్, ఎంపిడిఓ ఆంటోని, శివయ్య, పంచాయతీ కార్యదర్శి శివ, వైసిపి నాయకులు రాముడు, రాజశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన**

**కర్నూలు రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త**



ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమానికి హాజరైన గిరిజనులకు తెలిపారు. బుధవారం బి తాండ్రపాడు గ్రామ సమీపంలో రూ.1.35కోట్ల వ్యయంతో నిర్మించిన గిరిజన భవనంను ప్రారంభించిన అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజన, కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్, కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సాంప్రదాయ కార్యక్రమాలు, వివాహాలు ఇతర గిరిజన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమావేశాలు నిర్వహించుకొనుటకు రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన గిరిజన భవనాన్ని ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గిరిజనుల విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి తదితర అంశాలకు ప్రభుత్వ యంత్రాంగం సహాయ సహకారిగా ఉంటుందని పేర్కొన్నారు. గిరిజనుల పిల్లలు విద్యనభ్యసించుట కొరకు జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు ఉన్నాయని వీటిలో గిరిజనుల పిల్లలను చదివించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ గిరిజనులకు సూచించారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఒక అబ్బాయిని దత్తత చేసుకుని మంచిగా చదివిస్తానని సభాముఖంగా తెలియజేశారు. మన ప్రభుత్వం గిరిజనుల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మధ్యలో దళారీలు లేకుండ నేరుగా వారి ఖాతాలోనే నగదు జమయ్యే కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. సభా సమావేశాలు నిర్వహించుకునేందుకు మన ప్రభుత్వం చక్కటి భవనాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతంలో నివసించే ఆదివాసులకు వైద్యసౌకర్యాలు కూడా అందిస్తుందని అవసరమైతే అంబులెన్స్ల ద్వారా ఆసుపత్రిలకు తరలించి మెరుగైన వైద్యం కూడా అందిస్తుందన్నారు. అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన కాంపిటేషన్స్లో విజయం సాధించిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వీక్షకులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వీరికి కూడా బహుమతులు ప్రధానం చేశారు. తదనంతరం గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ ప్రజా సంఘాలు మరియు కుల సంఘాల ప్రతినిధులు, డివిఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలదేవస్థానం పనుల పరిశీలనలో ఏసిబి అధికారులు

**శ్రీశైల ంప్రాజేక్టు, ఆగస్టు09, ప్రభాతవార్త**



శ్రీశైలదేవస్థానంలో గతంలో జరిగిన అబివృద్ధి పనులపై ఎసిబి అదికారులకు అందిన పిర్యాదుల మేరకు గత రెండు రోజుల నుండి కర్నూలు జిల్లా ఏసిబి సర్కిల్ ఇన్స్పేక్టర్ వంశీనాథ్ ఆద్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలన జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆవుటర్ రింగురోడ్డు, మాడవీదలు, పుష్కరిణీ, వాటర్ వర్క్స తదితర పనులను పరిశీలించడం జరుగుతుంది. ఈ పనులల్లో నాణ్యత ప్రమాణాలకు తిలోదాకాలు ఇచ్చాయని పిర్యాదులు అందడంతో వాటిని ఎసిబి ఇంజనీరింగు బృందం అదికారులతో కలిసి శాంపిల్స్ను సెకరించడం జరుగుతుంది. సేకరించిన షాంపిల్స్ను ల్యాబుకు తరలించి టెస్ట్లు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఎసిబి డిఈ రామకృష్ణ, మరో 6 మంది సిబ్బంది, దేవస్థానం ఈఈ మురళీధర్రెడ్డి, ఏఈఈ భావన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి వద్దకు కాదు.. బండి దగ్గరకే..!

**- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆపరేటర్లు**
**- అస్తవ్యస్తంగా మారిన వాలంటీర్ల పనితీరు**
**- పట్టించుకొని అధికారులు**

**ఎమ్మిగనూరు , ఆగస్టు 09 ప్రభాతవార్త:**

ఇంటింటింకి రేషన్ పంపిణీ..వినడానికి బాగానే ఉంది. కానీ అమలులో నీరుగారుతోంది. నేరుగా ఇంటికే రేషన్ సరుకులు పంపించి..పేదల ప్రయాసల్ని తగ్గిస్తున్నామంటూ సీఎం, మంత్రులు చెప్పే మాటలు.. క్షేత్రస్థాయిలో నెరవేరడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వందల కోట్లకు పైగా ఖర్చు చేసి జగన్ సర్కార్ వాహనాలు ప్రవేశపెట్టింది. కానీ ఏం లాభం. ఎక్కడా ఇంటి ముంగటికే తెచ్చి ఇస్తున్న పరిస్థితి లేదు. ఎక్కడ రేషన్ ఇవ్వాలనేది ఎండీయూ ఆపరేటర్ల ఇష్టారాజ్యంగా మారిందని కార్డు దారులు ఆరోపిస్తున్నారు. శివారు కాలనీలకు వాహనాలు వెళ్లడం లేదని, వాహనం రాక కోసం పనులు మానుకోని ఎదురుచూడాల్సివస్తోందని కార్డు దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీరు డీలర్ల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, పనులు మానుకోవద్దు, మీఇంటి వద్దకే వాహనం వస్తుంది. నెలనెలా రేషన్ సరుకులు అందిస్తుంది అని రాష్ట్ర ముఖ్యమంత్రి, వైసిపి నాయకులు రోజూ గొప్పలు చెప్తుంటారు. కానీ ఎండీయూ వాహనాలు మాత్రం వరి ఇంటి వద్దకు వెళ్లడం లేదు. ఎమ్మిగనూరు పట్టణంలోని లక్ష్మీపేట కాలనీ యందు ఎండీయూ వాహనం నిలబడింది. కార్డుదారులంతా వెతుక్కుంటూ వెళ్లి సాయంత్రం నుంచి రాత్రి వరకు సరుకుల కోసం వేచి ఉన్నారు. గతంలో డీలరు వద్దకు వెళ్లి తెచ్చుకునేవారమని, ఇప్పుడు ఎండీయూ వాహనం ఎక్కడుందో వెతుక్కుని వెళ్లాల్సిన వస్తోందని కార్డు దారులు వాపోతున్నారు. కొంతమంది కార్డు దారులు ఒక వార్డు నుంచి మరో వార్డుకు మారితే వారి రేషన్ కార్డుకు బియ్యం, సరుకులు ఇవ్వకుండా ఎండీయూ వాహనాల ఆపరేటర్లను ప్రశ్నిస్తే మీ కార్డు ఏ వార్డుకు చెందిందో అక్కడికి వెళ్లి తెచ్చుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రేషన్ వాహనాల ద్వారా పంపిణీ చేసే ఆపరేటర్లకు ప్రతినెల ప్రభుత్వం వేల రూపాయల జీతం అందిస్తోంది. ఉన్నతాధికారులు ఇకనైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**- అస్తవ్యస్తంగా మారిన వాలంటీర్ల పనితీరు..!**

పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చింది. గౌరవ వేతనంగా వీరికి ఐదు నుంచి ఆరు వేల వరకు చెల్లిస్తుంది. యాభై కుటుంబాలకు సంబంధించిన సమాచారం, పెన్షన్, రేషన్ తదితర సమాచారం అధికారులకు అందచేయడం వీరి ప్రధాన విధి. ముఖ్యంగా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందచేయడం. ప్రారంభ కాలంలో సజావుగా జరిగినా..ప్రస్తుతం ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధిలో వాలంటీర్ వ్యవస్థ పనితీరుపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇక్క పెన్షన్ ఇవ్వడం తప్పా, కనీసం అధికారుల సమావేశాలకు వీరు వెళ్లకపోవడం గమనార్హం. వీరిపై అధికారుల నిఘా లేకపోవడమేనని చెబుతున్నారు. రేషన్ బియ్యం పంపిణి చేసే సమయంలో ఎండీయూ వాహనంతో పాటు వాలంటీర్ కూడ వచ్చి రేషన్ బియ్యంతో పాటు సరుకులు కూడ అందచేసేవారు. అయితే ప్రస్తుతం ఎండియూ వాహనాల దగ్గర వాలంటీర్ల జాడే కనిపించడం లేదని కార్డు దారులు ఆరోపిస్తున్నారు. కొంతమంది వాలంటీర్లకు కాలనీ వాసులు తమ సమస్యలు తెలియచేసేందుకు అనేక సార్లు ఫోన్ చేస్తే స్పందించడం లేదని కాలనీ వాసులు తెలుపుతున్నారు.

**- కార్డు ఎక్కడుంటే అక్కడే సరుకులు తీసుకోవాలంటున్న ఆపరేటర్..**
**(తిక్కమ్మ కార్డు దారురాలు) లక్ష్మీపేట**



ప్రతి నెలా నాకు, నా భర్తకు కలిపి పది కేజీల బియ్యం రేషన్ కార్డు ద్వార తీసుకుంటున్నాను. అయితే మంగళవారం లక్ష్మీపేట కాలనీలోకి ప్రతి నెలా వచ్చే వాహనం కాకుండా మరో ఎండీయూ వాహనం వచ్చింది. ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున రేషన్ బియ్యం, సరుకులు తీసుకునేందుకు వెళ్లి క్యూలో నిలిచోని ఉన్నాను. చివరిగా నా దగ్గరకు వచ్చే సరికి మీది వేరే వార్డుకు చెందిన రేషన్ కార్డు ఇక్కడ ఇవ్వమని దురుసుగా ప్రవర్తించి పంపడం జరిగింది. రేషన్ కార్డు ఉంటే ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకోవచ్చు అని అధికారులు చెబుతుంటే.. ఎండీయూ వాహనాల ఆపరేటర్లు మాత్రం బియ్యం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి వీరిపై చర్యలు తీసుకొని కార్డు దారులకు బియ్యం అందేలా చూడాలని కోరుతున్నాను.

# మోగిన విద్యుత్ కార్మికుల సమ్మె సైరన్..

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఇకపోతే ఏవైన చిన్నచిన్న పనులు చేసుకునేందుకు పిండి మిషన్‌లు, మిర్చి మిషన్‌లు కూడా పనిచేయలేవు.. జనజీవనం కరెంట్‌తోనే ముడిపడి ఉంది.. ఇంతగా కరెంట్ జనం మధ్య అత్యవసర వస్తువుగా మారిన సమయంలో విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లితే కరెంట్‌ను చూసుకునే వారు ఎవ్వరు.. విద్యుత్ కార్యాలయాలు అన్ని కూడ మూతపడుతాయి.. రైతులకు సకాలంలో అందాల్సిన ఉచిత విద్యుత్ కూడా అందకుండా పోతుందని, వేసిన పంటలు నీరు లేక వాడిపోయే పరిస్థితి ఉంటుందని రైతులు ఒకపక్క, ప్రజలు మరోపక్క ఆందోళన చెందుతున్నారు..రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సర్పంచులకు విడుదలైన కేంద్ర నిధుల నుండి ఎక్కువ శాతం విద్యుత్ బిల్లులను తీసుకుంటుంది.. అయితే తమకు మాత్రం న్యాయం జరగడం లేదని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు వాపోతున్నారు.. తమ న్యాయమైన డిమాండ్లు తీరే వరకు తాము విధులకు వెళ్లమని భీష్మించుకున్నారు..

**వినియోగదారుల్లో చార్జీల పెంపు భయం:**
ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగదారుల్లో భయం ఏర్పడింది.. మరోపక్క ఇంకో కొత్త భయం కూడా పట్టుకుంది.. విద్యుత్ అధికారులు, ఉద్యోగులు కోరినట్లుగా వారి జీతాలు పెంచి తిరిగి ఆ బారం తమ మీద మోపితే మరోసారి విద్యుత్ బిల్లులు షాక్ కొడుతాయని ప్రజలు భయపడుతున్నారు.. ఇప్పటికే సర్ చార్జీలు, సర్వీస్ చార్జీలు, బొగ్గు కొనుగోలు, ఎఫ్‌పీపీసీఏ లాంటి సంబంధిత చార్జీలు, సర్దుబాటు చార్జీలు వేస్తూ వినియోగదారుల నడ్డి విరుస్తున్నారు.. ఇక నుంచి ఉద్యోగులు జీతాల చార్జీలు కూడా వేస్తారన్న భయం కూడా వినియోగదారుల్లో నెలకుంది. .ఇంట్లో వాడుతున్న ఒక చిన్న బల్బుకు సైతం వందల్లో విద్యుత్ బిల్లులు వస్తుండగా మరీ ఉద్యోగులు జీతాల చార్జీలు కూడా వేస్తే ఎలా అనే భయం కూడా వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు.. మొత్తం మీద సుదీర్ఘ కాలం తరువాత విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నారు..

## ఇదెక్కడి మట్టి దోపిడి సారూ..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
లేకపోయినప్పటికి అనుమతులు ఉన్నాయని బుకాయిస్తూ ఎర్రమట్టిని యంత్రాలతో తవ్వి ట్రాక్టర్ల ద్వార అక్రమ రవాణ చేస్తూ జేబులను నింపుకుంటున్నారు. కళ్ళెదుటే అక్రమంగా ఎర్రమట్టిని ట్రాక్టర్లల్లో తరలివెళ్ళుతుంటే కూడ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ వదిలేస్తున్నారు. ఎర్రమట్టి అక్రమ తవ్వకాల దారుల నుండి అధికారులకు అందుతున్న నజరానాల వల్లనే చర్యలు తీసుకోలేక పోతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మొన్న వానకొండ, నేడు డంపింగ్ యార్డు పక్కన అధికారపార్టీ నాయకుల కనుసైగలల్లో యదేచ్చగా జరుగుతున్న అక్రమ ఎర్రమట్టి తవ్వకాలపై ప్రతిపక్షాలు కూడ నోరెత్తక పోవడం కూడ పలు అనుమానాలు కలిగిస్తున్నారు. పాలక, ప్రతిపక్ష నేతలు కలిసికట్టుగా ఎర్రమట్టి తవ్వకాలు చేస్తున్నారనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. ప్యాపిలి మండలంలోని ఇదెక్కడి అక్రమ తవ్వకాలు చెప్పండి మంత్రి సారూ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యదేచ్చగా జరుగుతున్న ఎర్రమట్టి తవ్వకాలపై మంత్రిగారూ స్పందించరా అని నిలదీస్తున్నారు. స్వయంగా ఆర్ధికమంత్రి బుగ్గన ఇలాఖాలో భారీస్థాయిలో అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు జరగడం శోచనీయం. మండలంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్న ఎర్రమట్టి అక్రమ తవ్వకాలను నివారించి సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరారు.

## జాతీయ రహదారిపై బారికేడ్ల ఏర్పాటు

**చిలకలడోణ,ఆగస్టు 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ, కల్లుదేవకుంట, చెట్నహళ్ళి, మంత్రాలయం వద్దఉన్న జాతీయ రహదారి 167పై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్‌రాజు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేర కు ఈ బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ బారికేడ్ల ఏర్పాట్ల ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.కాబట్టి ప్రతి వాహన డ్రైవర్ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు09,ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభ్‌ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుధవారం ప్రదోష కాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## 21న ఏపి ఎన్జీఓ మహాసభలను జయప్రదం చేయండి

**నందికొట్కూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** ఈ నెల 21న విజయవాడలో జరిగే ఏపి ఎన్జీఓ సంఘం రాష్ట్ర 21వ మహాసభలను జయప్రదం చేయాలని అధ్యక్ష కార్యదర్శిలు రాముడు, సత్యనారాయణ పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక ఎన్జీఓ భవనం నందు మహాసభ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు మహాసభలలో మన సమస్యల పరిష్కారానికై ఒక ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని, మహాసభలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరవుతున్నారని, ఇందులో మన సమస్యలను ఆయనకు వివరించడం జరుగుతుందని కావున మహాసభలకు భారీ ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు కార్మికులు తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీనువాసులు, సహాయ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు రాజశేఖర్, జాయింట్ సెక్రటరీ బి.వరలక్ష్మి, వెంకటలత, సభ్యులు పాల్గొన్నారు.

## బదిలీ వచ్చిన రిలీవ్ ఇవ్వని అధికారులు

**ఆదోని రూరల్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** బదిలీ వచ్చినా తహశీల్దార్ రిలీవ్ ఇవ్వటం లేదని ఇస్వి గ్రామ సచివాలయ విఆర్ఓ రామచంద్ర కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పనిఒత్తిడి భారంతో ఆరోగ్య పరిస్థితి బాగోలేక బుధవారం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదేవిధంగా గతంలో కూడా మండిగిరి విఆర్ఓ హనుమంతరావు స్వయాన కలెక్టర్ కార్యాలయంలోనే పనిఒత్తిడి భారంతో స్పృహ కోల్పోయి హాస్పిటల్ బారిన పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇస్వి విఆర్ఓ రిలీవ్ కోసం తహశీల్దార్ దగ్గరకు వెళ్లగా రిలీవ్ ఆర్డర్ కాపీలను చించిందనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పైస్థాయి అధికారులు చొరవ చూపి ఆ విఆర్ఓను రిలీవ్ చేయాల్సిందిగా విఆర్ఓ కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు09,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుధవారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.కాగా సాక్షిగణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ,ఫలుఫలోదాకాలతోనూ,హరిద్రోదకం,శుద్దజలంతో అభిషేకం నిర్వ హించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆల యాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

**పత్తికొండ,ఆగస్టు 9,ప్రభాతవార్త :** రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించాలని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. బుధవారం ఎస్‌సి కార్పొరేషన్ ఆద్వర్యంలో షెడ్యూల్ కులాలకు చెందిన పత్తికొండ నియోజకవర్గ పరిధిలోని 369మంది రైతులకు రూ.3కోట్ల69లక్షలు విలువ చేసే విత్తన కిట్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ఒక్కొక్క రైతుకు రూ.10వేలు విలువ చేసే విత్తన కిట్లను పంపిణీ చేస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు,ఎంపిపి నారాయణదాస్,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బాగాంధీ బాలికల వసతివుగృహానికి సెలవులు ఇవ్వాలి

**: కంటి కలకపై స్పందించని ప్రిన్సిపాల్‌పై శాఖపరైన చర్యలు తీసుకోవాలి**

**పగిద్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త :**నంద్యాల జిల్లా పగిద్యాల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బాబాలికల వసతిగృహంలో బాలికలకు ఐదు రోజులు సెలవులు ఇవ్వాలనీ పిడిఎస్‌యుఅధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి సుభాన్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు పి.మద్రిస్వామి మాట్లాడుతూ కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహంలో కొద్ది రోజుల నుండి బాలికలకు కంటికలక బారిపడ్డారన్నారు. ఒకరి నుండి మరోకరికి సోకే అవకాశంవుంది కావున బాలికలకు సెలవులు ఇవ్వాలన్నారు. అలాగే ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్ల కంటి కలక వచ్చిందనీ, కావున జిల్లా అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో అందోళన చేపడతామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మస్తాన్,సంతోష్, రాజు తదితరులుపాల్గొన్నారు.

## డిజిటల్, అడ్మినిస్టేటివ్ అంశాలపై శిక్షణ

**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:** 1 నుంచి 23 సచివాలయాల్లోని సచివాలయ కార్యదర్శులు రెండవ బ్యాచ్ స్కిల్ అప్‌గ్రేడేషన్ శిక్షణను బుధవారం పూర్తి చేసుకున్నారు. వారు డిజిటల్ మరియు అడ్మిస్టేటివ్ అంశాలపై విస్తృతంగా శిక్షణ పొందారు. రెండవ బ్యాచ్ పూర్తియిన సందర్భంగా కెఎంసి మేనేజరు ఎన్ చిన్నరాముడు వారిని అభినందిస్తు శిక్షణ ధృవపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో శిక్షణ కేంద్ర కో-ఆర్డినేటర్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## కలుగోట్లలో ముగిసిన మొహర్రం వేడుకలు

**వెల్దుర్తి,ఆగస్టు9,ప్రభాతవార్త :** మండలంలోని కలుగోట్ల గ్రామంలో బుధవారం మౌలాలిస్వామి పీర్లచా విడిలో ప్రతిష్టించిన మౌలాలి స్వామి, అలీ అక్బర్ పీర్లస్వాములను గ్రామ పురవీధుల్లో భక్తిశ్రద్దలు,తప్పెట మోతల నడుమ ఊరేగింపు నిర్వహించారు.ముందుగా భక్తులు పీర్లస్వాములకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఊరేగింపుతో



పీర్లస్వాములను ఏటికి తీసుకెళ్లి తిరిగి విషాద గీతాలతో పెట్టెల్లో ఉంచుకొని పీర్లచావిడికి తెచ్చుకున్నారు.దీంతో మొహర్రం ముగిసింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ యుగంధర్ పర్యవేక్షణలో వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి బందోబస్తు చర్యలు చేపట్టారు.నిర్వాహకులు అబ్దుల్‌గని,అబ్దుల్‌షరీఫ్, షేక్షావలి,మహబూబ్‌బాష, మగ్‌బుల్, గ్రామపెద్దలు,వైకాపా నాయకులు రామాంజనేయులు,వెంకటేష్,మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు09,ప్రభాతవార్త**
ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా కొమరంబీం ఆదివాసి చెంచు గిరిజన సంఘం ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని కొమరంబీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ ఆధ్యక్షులు వై.ఆశీర్వాదం తెలిపారు.ఈక్రమంలోనే శ్రీశైలంలోని మాణిక్యమ్మసెల చెంచు గూడేంలో బుధవారంనాడు అల్లూరి సీతారామరాజు,కొమరంబీం చిత్రపటాలకు పూలమాలను వేసి నివాళులు అర్పించారు.కాగా నీవాళలు అనంతరం ఆదివాసీ దినోత్సవం వర్ధిల్లాల్లి అని నినాదాలు చేసారు.తదుపరి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్బంగా అధ్యక్షులు వై.అశీర్వాదం మాట్లడుతూ అటవి హక్కుల చట్టం 2006 ను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచకుండా నీరుగార్చే ప్రయత్నం చేయడం జరుగుతుందని ఎద్దేవ చేసారు.నల్లమల్ల అడవిలో నివసిస్తున్న చెంచు గిరిజనులకు చెందిన భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు.చెంచు గిరిజనులకు విధ్యా,వైద్యం,ఉపాదికై అవసరమైన నిధులు పెంచి ఖర్చు పెట్టాని చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు బేనాహర్,జ్ఞానేశ్వర్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గోన్నారు.

## బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపండి

**బేతంచెర్ల,ఆగస్టు9,ప్రభాతవార్త:** దేశంలో మతకల్లోల్లను సృష్టిస్తూ నాశనం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపండని ప్రజా సంఘాల నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు,ఆర్.ఈశ్వరయ్యలు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని సీఐటీయు కార్యాలయం నుండి ర్యాలీగా పోస్టాఫీసు వద్దకు వెళ్లి ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్బంగా వై.బి.వెంకటేశ్వర్లు,ఆర్.ఈశ్వరయ్య,షేబారాణిలు మాట్లాడుతూ కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి అడ్డగోలుగా జీవోలను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చారన్నారు.కార్పొరేట్ శక్తులకు,పెట్టుబడిదారులకు ఊడిగం చేయడం జరుగుతుందన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావ దానికి ఆనాడు అన్ని వర్గాల ప్రజలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడడం జరిగిందన్నారు. అలాంటి పోరాటాల్లో ఎలాంటి ప్రాధాన్యతలేని బీజేపీ ప్రభుత్వం నేడు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మతకల్లోల్లతో యవత్తూ దేశాన్ని నాశనం చేస్తుందని వారన్నారు. ఇలాంటి విధానాలకు స్వప్తి చెప్పకపోతే ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు.2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పోస్టాఫీస్ సబ్ పోస్టుమాస్టర్ బాలయ్యకు అందించడం జరిగింది. సీఐటీయు,రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంజీవనాయుడు, నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు,రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసి డి.యం.

**నందికొట్కూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన ప్రయాణికుల నుండి సలహాలు సూచనల కొరకు స్థానిక ఏ.పి.ఎస్.ఆర్టీసి డిపో మేనేజర్ నాగేశ్వరరావు డైల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా డి.యం. ఓ ప్రకటనలో తెలిపారు. కావున ప్రయాణికులు, పట్టణ ప్రజలు ప్రయాణికులకు మెరుగైన సూచనలు ఇచ్చేందుకు ఈ క్రింది ఫోన్ నెం.9959225799కు ఉదయం 12 గంట నుండి 13 గంటల వరకు డైల్ చేసి సమస్యలను తెలుపవచ్చు ఆయన పేర్కొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**చాగలమర్రి,ఆగస్టు9,ప్రభాతవార్త:** సెప్టెంబర్ 6,7 తేదిల్లో నిర్వహించే కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించాలని చాగలమ ర్రి సమరసతా సేవా ఫౌండేషన్ సభ్యులు అన్నారు.కృష్ణాష్టమి సందర్భంగా చాగలమర్రిలో నిర్వహించే గ్రామోత్సవంలో పట్టణం నుండే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సమరసతా సేవా ఫౌండేషన్ నంద్యాల జిల్లా సహ కన్వీనర్ తల్ల నాగరాజు,ఎస్ఐఆర్‌డీ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్,ఆవుల కృష్ణయ్య యాదవ్,బండారు కృష్ణయ్య,మాజీ సర్పంచ్ పుల్లయ్య,పెద్ద దస్తగిరి,ఉపసర్పంచ్ శ్రీనివాసులు,గిరి,హరి,మాజీ ఎంపిటిసి కృష్ణయ్య,నాగేశ్వరరావు యాదవ్,పసల ప్రసాద్,అశ్వర్ధనారాయణ,బత్తుల వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఈఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలి

**నంద్యాల క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మానవ అభివృద్ధి సూచికలో అట్టడుగునున్న దళిత వాడలన్నిటిని ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా గుర్తించాలని అసైన్డ్ భూముల క్రయ విక్రయాలకు ఇచ్చిన ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని ఏపీ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, నంద్యాల మండలం అధ్యక్షులు ఏ ప్రవీణ్‌కుమార్‌లు పేర్కొనారు. బుధవారం నంద్యాల తహశీల్దార్ బయికాటి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.షెడ్యూల్ క్యాస్ట్ సబ్‌ప్లాన్ ఎస్సీ, ఎస్టీ ప్రకారం ఆంధ్రప్రదేశ్ దళితులకు ప్రతిసంవత్సరం అందాల్సిన రూ.10 కోట్లతో ప్రత్యేక గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేసి, విద్య, వైద్యం, సాగుభూమి, రక్షిత మంచినీరు. నివాస గృహాలు, ఉపాధి, ఉద్యోగం, శిశుమహిళల అభివృద్ధి, పౌష్టికాహారం, ఆరోగ్యం, మరుగుదొడ్లు, వంట, ఇంధనం, నీటిపారుదల, సంక్షేమ హాస్టళ్ళ అభివృద్ధి కొరకు అంటరాని తనం, అత్యాచారాల నిర్మూలన కొరకు వినియోగించాలని ఇందుకోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కోరారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్‌భూములను పెత్తందార్లకు కట్టబెట్టడానికి 7/77 చట్టాన్ని సవరించారు. తక్షణమే ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. 32 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయడం జరిగిందని ఇందులో సుమారు 15 లక్షలు అన్యాక్రాంతం అయినట్లు కోనేరు రంగారావు భూ కమిటీలో వెల్లడయిందని తెలిపారు. పేదల భూమిని రాజమార్గంలో భూస్వాములు కొట్టెయడానికి ప్రభుత్వ ం అవకాశం కల్పించిందని విమర్శిం చారు.గుర్రప్ప, జ్యోతి, శేఖర్, జిల్లా కమిటీ మెంబరు వి జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో 53 విద్యాడివిజన్ల నుంచి 74 విద్యా డివిజన్లకు పెంపు

**నంద్యాల విద్య, ఆగస్టు 9, ప్రభాతవార్త:** విద్యా ప్రమాణాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 53 విద్యా డివిజన్లను 74 విద్యాడివిజన్లుగా మార్పుచేస్తు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు ఆర్‌సినం.ఈఎస్‌ఈ02-11024-13/2023 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు నంద్యాల జిల్లాలో మూడు డివిజన్లు 29 మండలాలుగా కేటాయించారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఆత్మకూరు, బండిఆత్మకూరు, జూపాడుబంగ్లా, కొత్తపల్లె, మిడుతూరు, నందికొట్కూరు, పగిద్యాల, పాములపాడు, శ్రీశైలం, వెలుగోడు మండలాలను, డోన్ డివిజన్‌లో బనగానపల్లె, బేతంచెర్ల, డోన్, కోవెలకుంట్ల, అవుకు, ప్యాపిలి, మండలాలు, నంద్యాల డివిజన్‌లో ఆళ్లగడ్డ, చాగలమర్రి, దొర్నిపాడు, గడివేముల, గోస్పాడు, కొలిమిగుండ్ల, మహానంది,నంద్యాల పాణ్యం, రుద్రవరం, సంజామల, శిరివెళ్ల, ఉయ్యలవాడ మండలాలు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో మూడు డివిజన్లు 26 మండలాలుగా ఉన్నాయి. ఆదోని డివిజన్‌లో గోనెగండ్ల, హోలగుంద, కోసగి, కౌతాలం, ఆధోని, మంత్రాలయం, నందవరం, పెద్దకడబూరు, ఎమ్మిగనూరు మండలాలు ఉన్నాయి. కర్నూలు డివిజన్‌లో సి బెలగల్, గూడూరు, కోడుమూరు, కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, ఓర్వకల్లు, వెల్దుర్తి మండలాలు ఉన్నాయి. పత్తికొండ డివిజన్‌లో ఆలూరు, అస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి, క్రిష్ణగిరి, మద్దికెర, పత్తికొండ, తుగ్గలి మండలాలు ఉన్నాయి. ఈమండలాలన్నింటిలో ఎంఇఓలు, డిప్యూటి డిఇఓలు అయా పరిధిలో విజిట్‌లు, ఇన్స్పెక్షన్లు చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## కర్ణాటక మద్యం అమ్మితే చర్యలు తప్పవు

**పెద్దకడబూరు,ఆగస్ట్ 9,ప్రభాతవార్త:** గ్రామాల్లో కర్ణాటక మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని కోసిగి సిఐ ఎరిషావలి,ఎస్ఐ మహేష్‌కుమార్‌లు హెచ్చరించారు.బుధవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామ శివారులో దర్గావద్ద అక్రమ మద్యం రవాణా చేస్తున్న నాగలాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న,ఆంజనేయ కుల్లకుంటకు చెందిన దుర్గప్ప,బోయ యువరాజులపై దాడిచేసి వారివద్ద నుండి 8 బాకుస్ల కర్ణాటక మద్యాని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు.అలాగే మద్యం రవాణాకు వినియోగించిన బైక్‌లను స్వాధీనం చేసుకొని,నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**బేతంచెర్ల,ఆగస్టు9,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు భాగ్యోదయ స్కూల్ చైర్మన్ కానాల నాగలక్ష్మీదేవి బుధవారం తెలిపారు.2023-2024 విద్యా సంవత్సరానికిగాను పదవ తరగతి,ఇంటర్మీడియేట్ కోర్సులకుగాను సెప్టెంబర్ 15వ తేదిలోగా ఎలాంటి అపరాధ రుసుం చెల్లించకుండా ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు పొందవచ్చునని ఆమె తెలిపారు.అపరాధ రుసుంతో అక్టోబర్ 5వ తేది వరకు చివరి అవకాశం ఉంటుందన్నారు.చదువు మధ్యలో మానివేసినా యువతీ,యువకులు, పదోన్నతుల కోసం ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## డ్రిప్ స్పింకర్లకై రైతులు ఆర్‌బీకేలను సంప్రదించండి

**చాగలమర్రి,ఆగస్టు9,ప్రభాతవార్త:** గ్రామాల్లో డ్రిప్,స్పింకర్లు కావాల్సిన రైతులు ఆయా గ్రామాల్లోని రైతుభరోసా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు జిల్లా పీడీ సత్యనారాయణ తెలిపారు.మండలంలోని ముత్యాలపాడు బర్డ్స్ పాఠశాల ఆవరణంలో ఆళ్లగడ్డ,చాగలమర్రి,రుద్రవరం మండల్లాల్లోని ఆర్‌బీకే సిబ్బందికి డ్రిప్,స్పింకర్ల వినియోగం పై,రైతులకు అందించే సేవలు,సబ్సిడీల పై బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోరుబావి ఉన్న రైతులు సూక్ష్మ నీటి సాగుపథకానికి అర్హులన్నారు.రైతులు డ్రిప్,స్పింకర్ల కోసం రైతుభరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.బిందుసేద్యం చేసే ఐదెకరాలు ఉన్న రైతులు 90,ఐదెకరాలు పైబడి ఉన్న రైతులకు 70శాతం రాయతీతో పరికరాలు అందించడం జరుగుతుంద న్నారు. ఆళ్లగడ్డ ఏడీఏ రాంమోహన్‌రెడ్డి,ఉద్యానవనశాఖ అధికారి సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

**పెద్దకడబూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** నాభూమి..నాదేశం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో అట్టహాసంగా మొక్కలు నాటే కార్యక్రమానికి అధికారులు బుధవారం శ్రీకారం చుట్టారు.మండల పరిధిలోని తారాపురం,రంగాపురం,చిన్నకడబూరు గ్రామాల్లో ఎంపియుపి ప్రభుత్వ పాఠశాల,పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు,ఏపిడి లోకేష్,జడ్‌పిటిసి సభ్యులు రాజేశ్వరిలు మొక్కలు నాటారు.ఈ సందర్బంగా వారుమాట్లాడుతూ మొక్కల వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని గ్రామాల్లో నాటిన మొక్కను సంరక్షించుకోవాలన్నారు.ప్రతి పంచాయతీ పరిధిలో 75 మొక్కలు చొప్పున మండలంలోని అన్ని గ్రామాల్లో పదిరోజుల పాటు అ కార్యక్రమం కొనసాగుతుందని ఆయా పాఠశాల హెచ్‌ఎంలు,సర్పంచ్‌లు ఉపాధి హామీ సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.ఇప్పటికే అన్ని గ్రామాలకు ఫీల్డ్ అసిస్టెంట్‌ల ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీల్లో ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొని మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ రామన్న,హెచ్‌ఎంలు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సొంతభవనాలు లేకపోవడం సిగ్గుచేటు

**- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఎస్ పోతురాజు**

**ఆలూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో ప్రభుత్వ డిగ్రీ,ఐటిఐ కళాశాలలకు ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఎస్ పోతురాజు,సహాయ కార్యదర్శి బి పరమేష్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక జ్యోతిబసు భవన్‌లో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు ఉలిరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ,ఐటిఐ కళాశాలకు నిధులు కేటాయించి భవనాలు నిర్మించాలన్నారు. 1987లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించినా భవన నిర్మాణానికి రాజకీయ గ్రహణం పట్టి మద్యలో ఆగిపోయిందన్నారు. సొంతభవనాలు లేకపోవడంతో ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్-2లో కొన్ని గదులను డిగ్రీ కళాశాలకు ఇవ్వడంతో నాటి నుండి నేటివరకు అందులో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలకు కూడా 2008లో కళాశాల ఏర్పాటు చేస్తే నేటివరకు సొంతభవనం లేదన్నారు. ప్రభుత్వ బాయ్స్-1హైస్కూల్‌లో పాత గదులను ఐటిఐ కళాశాలకు ఇవ్వడంతో అందులోనే కళాశాల కొనసాగుతుందన్నారు. ఆ భవనాలు కూడా పురాతన భవనాలు కావడంతో భయం గుప్పెట్లో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారన్నారు. విద్యార్థి,యువజన సంఘాలు అనేక దఫాలు పోరాట ఉద్యమాలు చేస్తే 2019లో ఐటిఐ కళాశాలకు అగ్రహారం గ్రామ సమీపంలో కళాశాలకు స్థలం కేటాయించారని అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలాలు కేటాయించినా నిర్మాణాలకు నిధులు మంజూరు కాకపోవడంతో విద్యార్థులు చదువుకు ఆసక్తి కనబరచడం లేదన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బిజినవేములలో పంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ

**నందికొట్కూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** దేశ అమరవీరుల గౌరవార్థం నాభూమి -నాదేశం ఈ నెల 9 నుండి 15 వరకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీలలో కార్యక్రమాలు చేట్టారు. అందులో భాగంగా బుధవారం బిజినవేముల గ్రామంలో శిలాఫలకాలు ఏర్పాటు, మొక్కలు నాటడంతో పాటు పంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శోభారాణి, ఏపిఓ అలివేలుమంగమ్మ, ఈసి షబానా, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ అనుకూల వ్యవస్థపై పోరాటం

**దేవనకొండ,ఆగస్టు 9,ప్రభాతవార్త :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ అనుకూల వ్యవస్థపై పోరాటం కొనసాగిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్,సిఐటియు మండల కార్యదర్శి అశోక్,రైతు సంఘం మండల కార్యదర్శి సూరి,సీనియర్ నాయకులు శ్రీరాములు పేర్కొన్నారు. బుధవారం నాడు ఆగస్టు 9న క్విట్ ఇండియా నినాదం ఇచ్చిన రోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాలు ఇతర ప్రజా సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాల్లో భాగంగా అదేవిధంగా మండల కేంద్రాల నుండి దేశ రాష్ట్రపతికి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా స్థానిక గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపిన అనంతరం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో శరవేగంగా కార్పొరేట్ అనుకూల విధానాలు ముందుకు వస్తున్నాయని దీనివలన ప్రజానీకం ఆర్థికంగా సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలతో సామాన్యుడి బతుకు భారంగా మారుతుందని పేర్కొన్నారు. పరిశ్రమలు లేక ఉపాధి లేక యువత నిరుద్యోగం దేశంలో రోజురోజుకి పెరిగిపోతుందని విమర్శించారు. దేశ సంపదను కాపాడుకోవడానికి క్విట్ ఇండియా నినాదం స్ఫూర్తితో క్విట్ మోడీ నినాదంతో దేశాన్ని రక్షించుకుందామని వారు పేర్కొన్నారు. కార్మిక,కర్షక,ఇతర సామాజిక రంగాల,ప్రజా సంఘాల ఐక్యత ద్వారా దేశంలో రాబోయే రోజుల్లో పెద్ద క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజల డిమాండ్లను తహశీల్దార్ ద్వారా దేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి ఇవ్వవలసిన వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు ఇవ్వడానికి ప్రయత్నించగా తహశీల్దార్ నేను సమావేశంలో ఉన్నాను కుదరదు సమావేశం తర్వాత తీసుకుంటాననడంతో వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయ తలుపులకు అతికించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఓంకార్,రంగన్న, రాముడు,సామాజిక ఉద్యమ నాయకులు బంగి రంగన్న, రైతు సంఘం నాయకులు పల్లెదొడ్డి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పెరటితోటలపెంపకంపై మహిళలకు అవగాహన

**పగిద్యాల, ఆగస్టు 9,ప్రభాతవార్త :** పగిద్యాల మండలం నెహ్రూనగర్ గ్రామంలో బుధవారం పొదుపు సంఘాల మహిళలకు పెరటితోటలపెంపకంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పెరటి తోటల పెంపకంతోపాటు జీవామృతం తయారి వాటి ఉపయోగం వాడేవిధానం గురించి పొదుపు మహిళలకు వివరించారు. ఈసందర్భంగా పొదుపు మహిళలకు పెరటితోటల పెంచేందుకు విత్తనాలు అందజేశారు. ఈకార్యక్రమంలో సిసి ఉమాదేవి,విఏఓలు ఐసిఆర్‌పిలు పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం),ఆగస్టు 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామం ఊరిబయట కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం,గిల్లేస్గూరు గ్రామనికి చెందిన బోయ నాగరాజు అనేవ్యక్తి కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు.ఈ వ్యక్తివద్ద నుండి నాలుగు బాకుస్ల మద్యం పట్టుకున్నట్లు తెలిపారు.సుమారు 384 టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.వీరివెంట సిబ్బంది వీరేష్,భాస్కర్ తదితరులు ఉన్నారు.

## గొర్రెల పెంకం దార్లకు శిక్షణా కార్యక్రమం

**నందికొట్కూరు,ఆగస్టు 9,ప్రభాతవార్త:** స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో గొర్రెల పెంకందార్లకు నందికొట్కూరు సహాయ సంచాలకులు డా.డి.వరప్రసాద్ ఆధ్వర్యంలో వెటర్నరీ హాస్పటల్ పరిధిలోని గొర్రెల పెంకం దార్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా గొర్రెల పెంపకందార్ల శిక్షణా సంచాలకులు డా.ఎం.శ్రీనువాసురెడ్డి శిక్షణా కేంద్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. గొర్రెల పెంకందార్లకు సన్నజీవాలలో వచ్చే వ్యాధుల గురించి, గొర్రె,పొట్టేళ్ళ పిల్లల సంరక్షణ, యాజమాన్య పద్ధతులు, పేడ పరీక్ష, రక్తపరీక్షల ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకందార్ల శిక్షణా కేంద్రం డా.ప్రశాంతి, డా.పి.జానకి, రిసోర్స్ పర్సన్‌గా చౌట్కూరు డా.జి.చంద్రమోహన్‌యాదవ్, డా.సాయినాథ్‌రెడ్డి, డా.నవీన్‌కుమార్‌రెడ్డి, డా.షణ్ముక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసు పెట్టడం హాస్యాస్పదం

**ఆదోని,ఆగస్టు 9,ప్రభాతవార్త :** మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై హత్యాయత్నం కేసు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి మాజీ ఇంచార్జ్ ఆది కృష్ణమ్మ గుడిసె అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో అంగలు అనే గ్రామంలో వైసిపి కార్యకర్తలు రాళ్లదాడి చేసింది నిజం కాదా..?అంగలు అనే గ్రామం గుండా మాజీ సిఎం ప్రోగ్రాం ఉంది ఆ దారిలోనే వైసిపి కార్యకర్తలు గుముకూడి ఉంటే పోలీసులు ఏమి చేశారని ప్రశ్నించారు. వాళ్లని ఎందుకు చెదరగొట్టలేదు అసలు ఒక పార్టీ మీటింగ్ జరుగుతు న్నప్పుడు ఇంకొక పార్టీ కార్యకర్తలు ఎందుకు వచ్చి గొడవలు చేశారన్నారు. ఇది ఎవరి ప్రోద్బలంతో జరిగింది..ఇది పోలీసుల వైఫల్యం కాదా..?కేవలం సిఎం జగన్,మంత్రి పెద్దిరెడ్డిల సూచనల మేరకు పోలీసులు మాజీ సిఎం చంద్రబాబుపై కేసు పెట్టడం మంచి పద్దతి కాదన్నారు. మీరు ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర చేస్తున్నప్పుడు మేము కూడా మీకు ఇలాంటి ఇబ్బందులు కలిగించి ఉంటే మీరు పాదయాత్ర పూర్తి చేసి ఉండేవాళ్లా..?ప్రజాస్వామ్యంలో ఎవరైనా మీటింగ్‌లు జరుపుకోవచ్చు కానీ ఏపి ప్రజాస్వామ్యం అనేది మచ్చుకకు కూడా కనిపించడం లేదన్నారు. కేవలం అధికార పార్టీ వారికి మాత్రమే అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. ప్రతిపక్షాలు రోడ్డు మీదకు వచ్చినా అరెస్టు చేస్తారు.. మీటింగ్ పెట్టినా కూడా అరెస్టు చేస్తున్నారు..ఇది ఎక్కడి న్యాయం అన్నారు. పోలీసులు వన్‌సైడ్ ఉండకుండ ప్రజాస్వామ్యం రక్షించే విధంగా ఉంటే బాగుంటుందని ఆది కృష్ణమ్మ గుడిసె అన్నారు.

## మోదీ నుంచి దేశాన్ని కాపాడుకుందాం

**కౌతాళం, ఆగస్టు09, ప్రభాతవార్త ;** ప్రధాని నరేంద్రమోదీ నుంచి దేశాన్ని కాపాడుకుందాం క్విట్ కార్పొరేట్... సేవ్ ఇండియా.. సేవ్ అగ్రికల్చర్ అంటూ అఖిలపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అఖిలపక్ష పార్టీల నాయకుల ఆధ్వర్యంలో మండలకేంద్రమైన కౌతాళంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఆర్ఐ రాజశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య, రైతు కూలీ సంఘం మండలాధ్యక్షులు జగదీష్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై పన్నుల భారాలను మోపుతూ కార్మికులను బానిసలుగా మార్చేందుకు 44 లేబర్ చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చారన్నారు. మూడు వ్యవసాయ చట్టాల రూపంలో రైతాంగ భూములను కార్పొరేట్లకు అప్పగించేందుకు ప్రయత్నించారని విమర్శించారు. రైతులు మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి మోదీ మెడలను వంచి సాధించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు హనుమంతు, ఉలిగయ్య, సత్యప్ప, వలీ, మారయ్య, రైతు కూలీ సంఘం నాయకులు రత్నయ్య, వెంకోబా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు
## - 35 ద్విచక్రవాహనాలు సీజ్

**నంద్యాల క్రైం, ఆగస్టు 9, ప్రభాతవార్త:** భారీవాహనాలతో భారీ శబ్దాలతో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ షెక్ ఇస్మాయిల్ హెచ్చరించారు. బుధవారం ట్రాఫిక్‌పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ భారీ శబ్ద కాలుష్యానికి కారణమైన 35 ద్విచక్రవాహనాలు సీజ్ చేశామని తెలిపారు. సైలెన్సర్లు తీసి భారీ శబ్దాలు కారణమైన బండ్లకు జరిమాన విధిస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో ట్రాఫిక్ సిఐ క్రిష్ణయ్య ఆధ్వర్యంలో పట్టణంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఈడ్రైవ్‌లో ఇప్పటి వరకు అధిక శబ్దం కలిగించే బండ్లను సీజ్ చేశామని తెలిపారు. ఎక్కువ శబ్దం చేయడం వల్ల వయసుపైబడిన వారు హార్టు పెషెంట్లకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. వాహనాలు వచ్చినప్పటి నుంచి అదే సైలెన్సర్లుపెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. పోలీస్ తనిఖీల్లో శబ్దం చేసే బండ్లపై ఎంఇ,ఎసిటి మేరకు జరిమాన విధించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో ఎస్ఐలు మధు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడి.. చికిత్సపొందుతున్న టిడిపి
## కార్యకర్త మగ్బుల్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నంద్యాల రూరల్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మగ్బుల్ ప్రమాదవశాత్తు కిందపడి కాలు ఫ్యాక్చర్ అయినట్లు బంధువులు తెలిపారు. నంద్యాలలోని శ్రీసాయి మల్టీస్పెషాలిటి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న టిడిపి కార్యకర్త మగ్బుల్‌కు నంద్యాల టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి హాస్పటల్‌కు వెళ్లి గాయపడి చికిత్స పొందుతున్న కార్యకర్తను పరామర్శించారు. ఎమ్మెల్యేతో పాటు మండల కన్వీనరు గురునాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు బాలీశ్వర్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు బంగారు జగదీష్, విశ్వేశ్వర్‌రెడ్డి, మహేంద్రారెడ్డి తదతరులు పాల్గొని పరామర్శించారు.

## ఎమ్మెల్సీ గారు....మా సమస్యలను పరిష్కరించండి

**నంద్యాల విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలను, వారికి రావాల్సిన జీతాలను, ఎంఇఒలకు రావాల్సిన జీతాలు వెంటనే చెల్లించేందుకు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని నంద్యాల జిల్లా పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు రాంపక్కీర్‌రెడ్డి గౌరవాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డిలు కోరారు. బుధవారం నంద్యాలకు వచ్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని కలిసి సమస్యలపై చర్చించారు. ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ పాఠశాలల తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేసే విధంగా వ్యవహరిసున్నారని, విద్యార్థులకు నిర్వహించే నిర్మాణాత్మక మరియు సంగ్రహనాత్మక పరీక్షలు గంట వ్యవధిలో ఉదయం 2, మధ్యాహ్నం 2 నిర్వహించడం సాధ్యం కాదని సూచించారు. 1998, 2008 ఎంటిఎస్ జీతాలు చెల్లించాలని డిమాండ్‌చేశారు. మోడల్‌స్కూల్‌లో పనిచేయుచున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులకు జీతాలు చేసుకునేందుకు బడ్జెట్ ఇప్పించాలని కోరారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు హాజరు నమోదులో అటెండెన్స్‌యాప్ సరిగా పనిచేయడం లేదని సర్వర్ సమస్యను పరిష్కరించాలని పాఠశాలకు రావాల్సిన గ్రాంట్‌లను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలకు సంబంధించి విద్యుత్ బిల్లులను ప్రభుత్వంమే చెల్లిస్తుంనది విద్యాశాఖ మంత్రి ఉత్తర్వులను వెంటనే విడుదల చేయించాలని కోరారు. సమావేశంలో వేణుగోపాల్‌రెడ్డి, హేగ్డే సత్యనారాయణ, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లను సద్వినియోగం చేసుకోవాలి



**ఆళ్లగడ్డ, ఆగష్టు 9, ప్రభాత వార్త:** ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ప్రారం భోత్సవంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సా ర్మట్ టౌన్ షిప్‌లను మధ్య తరగతి కుటుంబాలు సద్వినియోగం చేసుకోసుకొని సొంతిటి కలను సాకారం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ధరకే ఇంటిస్థలాన్ని కేటాయించాలన్న ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ మహత్తర అవకాశాన్ని ప్రతిఒక్క మధ్యతరగతి కుటుంబాలు సద్వినియోగం చేసకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే లేఅవుట్ బ్రోచర్‌ను అవిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలి

**దేవనకొండ, ఆగష్టు 9, ప్రభాతవార్త :** ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన ప్రతిరైతు పంటనమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి పంట నమోదు కార్యక్రమం మొదలవుతుందని కాబున ప్రతిఒక్క రైతు వారి భాద్యతగా పంట నమోదు చేయించుకోవాలని పంట నమోదు చేయించుకోవడం వలన ఇన్‌పుట్ సబ్సీడీ, ఇన్సూరెన్స్, బ్యాంక్ లోన్, మద్దతు ధరతో కొనుగోలు వంటి వాటికి ప్రయోజనం కలుగుతుందన్నారు. కావున రైతు సోదరులు తప్పనిసరిగా పంటనమోదు చేసుకోవాలన్నారు. మండలంలో 30వేల హెక్టార్లు ఖరీఫ్‌లో పంటలు సాగు చేయడం జరిగిందన్నారు. ఏఈఓలు రంగన్న, యోగి, వీఏఏ మల్లీ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అందక ప్రజల ఆకలి కేక....

**– టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్**

**కౌతాళం, ఆగస్ట్09, ప్రభాతవార్త ;** రేషన్ బియ్యం అందకపోవడంతో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇంతవరకు చౌక దుకాణాల నుంచి రేషనన బియ్యం ప్రజలకు అందలేదన్నారు. రేషన్ బియ్యం ప్రతినెలా 1వ తేదీనే ప్రజలకు అందాల్సి ఉండగా, ఇప్పటివరకు అందకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై మిషన్‌లో సర్వర్ సాంకేతిక లోపం వల్ల ఆలస్యం అయ్యిందని సాకులు చెబుతున్నారన్నారు. ప్రజల ఇబ్బందులు అధికారులకు పట్టడం లేదన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించి కార్డుదారులందరికీ త్వరితగతిన రేషన్ బియ్యం అందించాలన్నారు. లేనిపక్షంలో కార్డుదారులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

## భవిష్యత్తు అంతా సైన్స్‌దే

**-శాస్త్ర పరిశోధనలు విద్యార్థి స్థాయి నుంచే జరగాలి -డిఇఓ**



**నంద్యాల విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త:** సరికొత్త అలోచనలతో సృజనాత్మక కలిగి సమాజానికి ఉపయోగకరంగా శాస్త్ర పరిశోదనలు విద్యార్థిస్థాయి నుంచే ఎదగాలని, జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు వర్కుషాపును నిర్వహించారు. జిల్లాలో 29 మండలాల్లో ఉన్న ప్రతి ఉన్నత పాఠశాల నుంచి ఐదు ప్రాజెక్టులు, ప్రాధమికోన్నత పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టులు, అన్ని ప్రభుత్వ, రెసిడెన్సియల్ కెజిబివి ప్రైవేట్ పాఠశాలల నుంచి నూతనంగా సరికొత్త అలోచనలతో సృజనాత్మకంగా కలిగిన ప్రాజెక్టులు ఉండాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులను భావి భారత శాస్త్రజ్ఞునులుగా తీర్చిదిద్దాల్సినబాధ్యత ఉపాధ్యాయులదే అని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతిప్రాజెక్టును అన్‌లైన్‌లో నమోదుచేసి జిల్లాను సైన్స్‌పరంగా ఉన్నతస్థానంలో నిలపాలని ఉపాధ్యాయులను కోరారు. రాబోయే కాలమంతా సైన్స్‌దే అని సైన్స్‌కు మంచి భవిష్యత్తు ఉందని ఈనాడు ఇస్రో నుంచి చంద్రుడి వరకు వెళ్లిన పరిజ్ఞానాన్ని మన దేశం అమలుచేస్తున్న కార్యక్రమాలు కూడ విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. ప్రతివిద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగేందుకు అందరు కృషిచేయాలనిపేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ బ్రహ్మం, జిల్లా సైన్స్ కో-ఆర్డినేటర్‌లు కెవి సుబ్బారెడ్డి, నాగేంద్రకుమార్, సైన్స్ అధికారి సుందర్‌రావు, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతిచెందిన సయ్యద్‌బాష

**-వివరాలు తెలుసుకుంటున్న భూమా**



**ఆళ్లగడ్డ, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె గ్రామానికి చెందిన సయ్యద్ బాష గౌండ పనిమిత్తం వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ బిజెపి ఇంచార్జ్ భూమా కిశోర్‌రెడ్డి ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వివరాలు తెలుసుకొని సయ్యద్‌బాష పార్థివదేహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటానని హామి ఇచ్చి రూ.10 వేలు అర్థికసాయం అందజేశారు. ఈయన వెంట పార్టీ నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

## కొత్త ముచ్చుమర్రిలో నాభూమి -నాదేశం కార్యక్రమం

**పగిడ్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో బుధవారం నా భూమి – నాదేశం కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కాటం రాథమ్మ అధ్వర్యంలోశిలాపలక ఆవిష్కరణ, ప్రతిజ్ఞా కార్యక్రమం జరిగింది. సర్పంచ్ రాథమ్మ జాతీయ పతాకం ఎగురవేశారు. దేశరక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులకువందనాలు తెలిపారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి బిఎల్.నాగేంద్రయ్య, ఏపిఓ మద్దిలేటి, ఎఇ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, వైకాపా నాయకులు కాటం రమేష్‌రెడ్డి, టిఏలు, పిఎస్. సచివాలయసిబ్బంది, పాల్గొన్నారు.

## క్విట్‌మోడీ....సేవ్ ఇండియా -కాంగ్రెస్ నాయకులు నినాదం

**నంద్యాల టెక్కె, ఆగష్టు 9, ప్రభాతవార్త:** క్విట్ ఇండియా దినోత్సవ ఉద్యమ స్ఫూర్తితో క్విట్‌మోడీ సేవ్ ఇండియా అనే నినాదంతో దేశ ప్రజలందరు ముందుకు సాగాలని ఎఐసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.చింతల మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం మహాత్మగాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు, జిల్లా కోశాధికారి ఎస్‌వైడి ప్రసాద్‌లు పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తు పేదరికాన్ని నిరుద్యోగాన్ని పెంచుతూ దేశాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. అర్ధరాత్రి మహిళలు ఒంటరిగా నడవగలిగినప్పుడే మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు అన్న మాటలు నిజం కాకుండా ఆర్‌ఎస్ఎస్ శ్రేణులు మహిళలను పట్టపగలు వివస్త్రలను చేసి ఊరేగింపుగా తీసుకెళ్లి బలత్కారం చేసి వారి కుటుంబ సభ్యులను హత్యచేసిన సంఘటనలు జరుగుతుంటే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు. బి అంటే బాబు అని జె అంటే జగన్ అని పి అంటే పవన్‌కళ్యాణ్ అంటూ వారు విమర్శించారు. దేశాన్ని కొంతమంది సంపన్నులకు అప్పగిస్తున్నారని అందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో మస్తాన్‌ఖాన్, శివారెడ్డి, సంపంగి రామకృష్ణ, చాబోలు సలాం, రఫీ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిస్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

**పత్తికొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త :** స్కానింగ్ కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణిస్త్రీలకు పోచిమిరెడ్డి సేవాదళ్ ఆద్వర్యంలో బుధవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రతినెల 9వ తేదీన స్కానింగ్ కొరకు వచ్చే గర్భిణిస్త్రీలు, వారి సహాయకులకు ప్రభుత్వ వైద్యాధికారిణి కల్పన భోజనం వడ్డించి ప్రారంభించారు. ప్రతినెల మాదిరిగానే దాదాపు 300మంది గర్భిణిస్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు అనిత, సరోజ, వార్డుమెంబర్ లైట్ నాగరాజు, మాజీ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కె కోటేశ్వరరావు, శివ, పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టును
## 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలి

**హొళగుంద, ఆగస్టు 9, ప్రభాతవార్త :** వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మయ్య, ఆలూరు మండల కార్యదర్శి ఒతూరప్పలు డిమాండ్ చేశారు. ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని కోరుతూ బుధవారం సిపిఐ ఆద్వర్యంలో హొళగుంద మండల సమితి నాయకులు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలిచిపోయిన ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు 2013భూసేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వేదావతి ప్రాజెక్టు 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించి ఆస్పరి మండలాన్ని వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి 80వేల ఎకరాలకు సాగునీరు అందించాలని 253గ్రామాలకు తాగునీరు అందించాలన్నారు. ఈ ప్రాజక్టు పూర్తయ్యేవరకు పోరాటాలు ఆగవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రంగన్న, రైతుసంఘం నాయకుడు కృష్ణయ్య, అబ్దుల్లా, సిపిఐ నాయకులు సలాంసాబ్, హినహిత, ఆరిఫ్, నూర్‌భాషా, ఫరూక్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి ఆశ్రమంలో అనాథలకు అన్నదానం

**ఆదోనిటౌన్, ఆగస్టు09, ప్రభాతవార్త ;** సినీ నటుడు సూపర్‌స్టార్ మహేష్‌బాబు 48వ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అభిమాన సంఘం నాయకులు ఆదోనిలోని జీవనజ్యోతి ఆశ్రమంలో అనాథ వృద్ధులకు, మానసిక రోగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మహేష్‌బాబు అభిమానులు మాట్లాడుతూ మహేష్‌బాబు సమాజంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. 4500 మందికి సహాయపడ్డారని చెప్పారు. ఇలాంటి మంచి మనస్సున్న మహేష్‌బాబు నిజమైన హీరో అని చెప్పారు. ఇలంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు మహేష్, విజయ్‌కుమార్, నాగప్ప, పవన్, ఆశ్రమ డైరెక్టర్ విక్టర్‌పాల్ ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు. అంతకుందు కేకు కట్ చేసి అందరికి పంచి పెట్టారు.

## వరి పంటపై పొలంబడి

**గడివేముల, ఆగస్టు09, ప్రభాతవార్త ;** మండలంలోని దుర్వేసి గ్రామంలో బుధవారంనాడు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరి పంటపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా రైతులకు బ్యాలెట్ టెస్ట్ నిర్వహించారు. ఈ బ్యాలెట్ టెస్ట్ రైతులకు పొలంబడి మీద అవగాహన కోసం, మట్టి నమూనా పరీక్ష ఫలితాల గురించి వివరించారు. రైతు యొక్క రెండు ఎకరాల పొలంబడి ఎంపిక, దానిలో అర్థ ఎకరా రైతు ఆచరించు పద్ధతులు, ఒక ఎకరా ప్రయోగాలు పద్ధతి, అర్ధ ఎకరా సమగ్ర పంటలు యాజమాన్యం పద్ధతి గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం నుంచి ఏడీఏ సరళమ్మ, మంజువాణి, ఏఓ ప్రభావతమ్మ, మండల ఏఓ హేమసుందర్‌రెడ్డి, వీఏఏ వెంకటరవికుమార్, ఆర్‌బీకే చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి, రమేష్, రైతులు పాల్గొన్సనరు.

## కర్ణాటక మద్యం అమ్మితే చర్యలు తప్పవు

**:-కోసిగి సిఐ ఎరిషావలి**

**పెద్దకడబూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త:** గ్రామాల్లో కర్ణాటక మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని కోసిగి సిఐ ఎరిషావలి, ఎస్ఐ మహేష్‌కుమార్‌లు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామ శివారులో దర్గావద్ద అక్రమ మద్యం రవాణా చేస్తున్న నాగలాపురం గ్రామానికి చెందిన బోయ ఈరన్న, ఆంజనేయ కుల్లకుంటకు చెందిన దుర్గప్ప, బోయ యువరాజులపై దాడిచేసి వారివద్ద నుండి 8 బాక్సుల కర్ణాటక మద్యాని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. అలాగే మద్యం రవాణాకు వినియోగించిన భైక్‌లను స్వాధీనం చేసుకొని, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

## స్నేహమంటే ఇదేరా?-ప్రాణదాతలైన మిత్రులు



**కోవెలకుంట్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మనము కష్టాల్లో ఉన్నప్పుడు దాయాదులు బంధువులు ఎవరు ఏమి చేయ్యరు కష్టము వచ్చినప్పుడు, అవదలో ఉన్నప్పుడు ఎవరి చెప్పుకున్నా ప్రయోజనము ఉండదు కాని ఒక్క ప్రాణసమానమైన మిత్రుడికి చెప్పితే దానికి ఇతరులకు చెప్పకుండా ననీకు చెడు చేయ్యకుండా కడుపులో దాచుకుని చేతనైతే కాస్త చేయూత ఇచ్చేవాడే మిత్రుడు అలాంటి సంఘటనకు ఉదాహరణ కోవెలకుంట్ల పట్టణంలో ఒక ముస్లీం యువకుడు తనకు ప్రాణాత్మకమైన వ్యాది ప్రభలడముతో దానికి తన తోటి మిత్రులకు చెప్పడా వారు చందాలు వేసుకుని మిత్రుదుని అదుకున్న సంఘటన చోటు చేసుకుంది. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన షఫీ అనే వ్యక్తి ప్రాణాత్మకమైన వ్యాది రావడము దానికి నయము చేసుకోవడానికి దాదాపు లక్షకు పైగా ఖర్చు అవుతుందని తెలియడముతో అ విషయాన్ని తన మిత్రుడైన సప్తగిరి పాఠశాల కరస్పాడెంటు సప్తగిరి నాగేశ్వరరెడ్డి దృష్టికి తీసుకురావడము జరిగింది. దీని తోతన చిన్ననాటి మిత్రుదుని ఎలాగైన కాపాడు కోవాలనే తలంపుతో అతని సహచర మిత్రులకు విషయాన్ని చేరవేసి అందరు కలిసి ఏకంగా రూ 113000 వసూలు చేసి మిత్రుడైన షఫీకి అందించారు అందుకే పెద్దలు అంటారు అపదలో ఉన్నపుడు కష్టము వచ్చినప్పుడు బార్యతో తల్లిదండ్రులతో, బందవులతో చెప్పని విషమాన్ని మిత్రుతునితో పంచుకోవాలని ఇక్కడ కూడా అదే షఫీ ఎవరికి చెప్పకుండా మిత్రుడైన నాగేశ్వరరెడ్డి అశ్రయించి తన బాదను అర్థము చేసుకోవాలని కోరగా దానికి స్పందించి ప్రాణాలను కాపాడారు అందుకే ఇదేరా స్నేహమంటే?

## అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

**చాగలమర్రి, ఆగస్టు9, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని కులూరు రస్తాలో అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసమైంది. గ్రామానికి చెందిన రైతు చాంద్‌బాషా, ఆనంద్, ఓబులేసు, బాలకృష్ణలకు చెందిన దాదాపు 30 ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేశారు. బుధవారం తెల్లవారుజామున పందులు గుంపుగుంపులుగా వచ్చి మొక్కజొన్న పొలాల్లో స్వైరవిహారం చేసి పంటను నాశనం చేశాయి. త్వరలోనే చేతికొచ్చే పంట నేలపాలు కావడంతో తీవ్రంగా నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అణ్వాయుధాలు వద్దు శాంతి ముద్దు

**చాగలమర్రి, ఆగస్టు9, ప్రభాతవార్త:** అణ్వాయుధాలు వద్దని దేశానికి శాంతి ముద్దని ప్రధానోపాధ్యాయులు జీవయ్య, దీక్ష జిల్లా ఆర్డినేటర్ నాగేంద్రకుమార్‌లు తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నవంగలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిరోషిమా నాగసాకి వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా హిరోషిమా నాగసాకి దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, రుతమ్మ, జయన్న, చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డిలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల కార్యక్రమాన్ని
## విజయవంతం చేయండి

**నంద్యాల హాస్పటల్ ఆగష్టు 9, ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం చేయాలని డిఎం అండ్‌హెచ్ఓ డా.ఆర్ వెంకటరమణ తన ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో నంద్యాల జిల్లాలో 0 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న లబ్దిదారులు 4,60,219 మందిని గుర్తించడం జరిగిందని జిల్లాలో ఈకార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా ఇంచార్జీ కో-ఆర్డినేటర్ డా.ఎన్ కాంతారావు నాయక్ అధ్వర్య ంలోఅన్నిరకాల ఏరా ్వట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమ పర్యవేక్షణకు నియమించిన జిల్లా ప్రొగ్రామ్ అధికారులు వారికి కేటాయించిన పిహెచ్‌సి, యూపిహెచ్‌సిలలో కార్య క్రమ ఏర్పాటు గురించి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ప్రైవేట్‌కళాశాలలు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, సాంకేతిక వృత్తి నైపుణ్య విద్యాసంస్థల్లో ఈకార్యక్రమం నిర్వహించడానికి అవసరమైన అల్‌బెండోజోల్ 400 ఎంజి మాత్రలు నిల్వ విలువ సంబంధిత రిపోర్టింగ్ ఫార్మట్స్, పోస్టర్లు, కరపత్రాలు అందుబాటులో ఉన్నాయని ఈకార్యక్రమం ఎటువంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 0 నుంచి 2 సంవత్సరాల చిన్నారులకు అల్‌బెండోజోల్ 400 ఎంజి మాత్రలు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని 01-02 సంవత్సరాల పిల్లలకు మాత్రలో సగం మాత్రమే చిన్నారులకు మొత్తగా పొడిచేసి నీటిలో కలిపి చెంచాతో తాగించాలన్నారు. నులిపురుగుల వల్ల విద్యార్థులకు చదువుపై ఏకాగ్రత కోల్పోతారని రక్తహీనతకు గురవుతారని పోషకాహారలోపం వస్తుందని ఆకలిలేకపోవడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయని ఈనులిపురుగుల నివారణకు ప్రతిసంవత్సరం రెండుసార్లు ఫిబ్రవరి/మార్చి మరియు ఆగష్టు నెలల్లో అల్‌బెండోజోల్ మాత్రల పంపిణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## నా భూమి నాదేశంలో అందరు
## భాగస్వాములు కండి - ఎంపిడివో

**బేతంచెర్ల, ఆగస్టు9, ప్రభాతవార్త:** జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా నా భూమి నా దేశం, వీరులకు వందనం, నేల తల్లికి నమస్కారం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములై దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఎంపిడివో వెంగన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని ఆర్ బుక్కాపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ నాగరాజు అధ్యక్షతన నా భూమి నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు బలరాముడు, రమణ, సచివాలయ కార్యదర్శి హరిత, స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధి సిబ్బంది చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమ ఉద్దేశ్యాన్ని ప్రతిఒక్కరు పాటించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పర్యావరణంతోపాటు దేశం కోసం అమరులైన వీరులకు అలాగే మానవ మనుగడకు జీవనాధారమైన నేల తల్లిని నమస్కరించుకుంటూ అన్ని విధాలుగా దేశాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎంపిడివో వెంగన్న, సర్పంచ్ నాగరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శేషన్న, టీఏ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని
## ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఓ



**వెల్దుర్తి, ఆగస్టు9, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి పిహెచ్‌సి పరిధిలోని చెరుకులపాడు, ఉలిందకొండ పిహెచ్‌సి పరిధిలోని వెల్దుర్తి 7వ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని బుధవారం కర్నూలు జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్.ప్రవీణ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కార్యకర్తల, అంగన్‌వాడీ కార్యకర్తల రికార్డులు ఎసిపి కార్డ్సను ఆయన పరిశీలించారు. గర్భవతులకు ఐరన్ మాత్రలు, బరువు, ఎత్తు తక్కువ గల పిల్లలకు విటమిన్ ఏ సిరప్, ఐరన్ సిరప్‌లను డాక్టర్.ప్రవీన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ, పిల్లలకు సమయానుసారంగా ఇవ్వవలసిన టీకాలు ఇవ్వలేకపోతే ఆగస్టు 7 నుంచి 12వ తేది వరకు జరుగు ఇంద్రధనుష్ కార్యక్రమంలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు, ముఖ్యంగా గర్భిణీలకు టీకాలు వేయించి ఆ వివరాలను యు విన్ పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని ఆయన ఆరోగ్యకార్తలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నవీన్, డాక్టర్ వరప్రసాద్, జిల్లా కమ్యూనిటీ మొబైలైజర్ ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యనకండ్లలో జిఎన్ఎస్‌హెచ్
## కాల్వను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బిసి



**బనగానపల్లె రూరల్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యనకండ్ల గ్రామ సమీపంలో గల జిఎన్ఎస్‌హెచ్ కాల్వను బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి అధ్వర్యంలో మండలంలోని టిడిపి శ్రేణులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిసి మాట్లాడుతూ ఈవైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రాష్ట్రంలో వున్న ఏ ప్రాజెక్టును పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం వారి కమిషన్ల కోసం రాష్ట్రంలోని జిఎన్ఎస్‌హెచ్ కాల్వలకు సిమెంటుతో లైనింగ్‌లు వేయడం జరిగిందన్నారు. ఈలైనింగ్ వేయడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడం జరుగుతుందని రైతన్నల పంటపొలాల్లోని బోర్లు ఎండిపోవడం జరుగుతుందన్నారు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈకాల్వకలు రంధ్రాలు వేస్తామన్నారు. తద్వారా భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే యనకండ్ల సమీపంలో జిఎన్ఎస్‌హెచ్ కాల్వ సిమెంటు లైనింగ్ పనులకు నాసిరకం సామాగ్రి వాడడం వల్ల ఇది కృంగిపోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మేం ప్రతిపక్షంలో ఉన్నందున ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు తెలుగుయువత అధ్యక్షులు బొబ్బల గోపాల్‌రెడ్డి, బొబ్బల మధనభూపాల్‌రెడ్డి, యనకండ్ల ఖాదర్, లాయర్ నాగేంద్రారెడ్డి, బిసి బాలతిమ్మారెడ్డి (చిచ్చా)మాజీ ఎమ్మెల్యే బిసి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, గుళ్లదుర్తి హరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈక్రాప్ నమోదు తప్పనిసరి

**బండిఆత్మకూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** రైతులు తప్పకుండా ఈక్రాప్ నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని పార్నపల్లెలో రైతు శ్రీనివాసరెడ్డి పంట వద్ద కొత్తయాప్‌తో ఈక్రాప్ బుకింగ్‌చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి ఈక్రాప్ బుకింగ్ ఈరోజు నుంచే మొదలయిందని ఈక్రాప్ నమోదు చేసుకోవడానికి కొత్తయాప్ ద్వారా జియోకోర్డినెన్స్‌తో ఈక్రాప్ బుకింగ్ చేస్తున్నామన్నారు. రైతులు అందరు ఈక్రాప్ నమోదు చేసుకోవాలనిసూచించారు. ఇప్పటి వరకు మన జిల్లాలో లక్ష 2 వేల హెక్టార్లు వివిధ పంటలు సాగురూపంలో ఉన్నాయని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారుల వద్ద రైతులు ఈక్రాప్ చేయాలన్నారు. దీని వల్ల పంటభీమ, సబ్సిడి, పంట నష్టపరిహారం అందే అవకాశం ఉందన్నారు. ఈయన వెంట వ్యవసాయ అధికారులు అయూబ్‌బాష, స్వాతి, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## సెల్ఫీఛాలెంజ్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా



**మహానంది, ఆగష్టు 9, ప్రభాతవార్త:** సెల్ఫీచాలెంచ్ కార్యక్రమంలో మహానంది మండలంలో శ్రీశైల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. ముందుగా శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకొని మహానందిలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనం, స్వామివార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మండలంలోని ఎంసి ఫారం నందు పాలేరువాగు వంతెన నిర్మాణం, వ్యవసాయ కళాశాల రోడ్డు తదితర వాటిని ఆయన పరిశీలించారు. మహానంది వ్యవసాయ కళాశాల వరకు సుమారు 3 కిలోమీటర్ల దూరం పనులు పనులు అగిపోయాయని రహదారుల్లో ప్రతినిత్యం మహానంది క్షేత్రానికి వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. గుంతలు ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. గాజులపల్లెలో షాధిఖాన నిర్మాణం గత ప్రభుత్వంలో మొదలుపెట్టినా నేటికి నిధులు నేటికి అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు బనాయించడం తప్ప ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కర్త బన్నూరు రామలింగారెడ్డి, తమడపల్లె జనార్ధన్‌రెడ్డి, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాద్ రావు, ఆర్ఎస్ గాజులపల్లె సర్పంచ్ అస్లాం బాష, శ్రీను, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ ముట్టడి

**మహానంది, ఆగష్టు 9, ప్రభాతవార్త:** మహానంది మండలంలోని గత రెండు రోజులుగా విద్యుత్‌కోతలు అధికం అవడంతో గాజులపల్లె గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గాజులపల్లె ప్రజలు మాట్లాడుతూ గత రెండురోజులుగా లోడ్ రిలీఫ్ అనే పేరుతో గ్రామంలో ఇష్టం వచ్చినట్లు విద్యుత్‌కోతలు విధిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున విద్యుత సబ్‌స్టేషన్ ముందు టార్చిలైట్ల వెలుతురులో కూర్చొన్నారు. ఫోన్‌ద్వారా అధికారులను సంప్రదిస్తే స్పందించడం లేదనివాపోయారు. గత రెండురోజులుగా రాత్రి సమయాల్లో కరెంటు కోతలు విధించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. గ్రామాల్లో చీకటితో పాటు దోమల బెడద ఎక్కువ అవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ అధికారులు ఎల్ఆర్ పేరుతో కరెంటు నిలిపివేస్తున్నట్లు మండల ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండలంలోని గ్రామాలన్ని చీకట్లో మగ్గుతున్నారు. విద్యుత్‌చార్జీల భారం మోస్తున్న కూడ విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రజలు అవేదన చెందుతున్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానము చైర్మన్‌కలిసిన గుండం

**కోవెలకుంట్ల, ఆగస్టు 9, ప్రభాతవార్త :** నూతనంగా తిరుపతి దేవస్థానము చైర్మన్‌గా ఎన్నికైన భూముల కరుణాకరరెడ్డిని వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి సంజామల సహకార బ్యాంకు చైర్మన్ గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి కలిసి పుష్పగుంచము అందించారు. వైవిసుబ్బారెడ్డి పదవీ కాలము ముగియడము తిరుమల తిరుపతి దేవస్థానము చైర్మన్ యంయల్ఏ భూముల .కరుణాకరరెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం చైర్మన్‌గా ఎంపిక చేసింది. దీనితో బుదవారము ఉదయం శ్రీకాళహస్తి ఎంఎల్ఏ మదుసూదనరెడ్డితో కలసి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి, సంజామల సహకార బ్యాంకు చైర్మన్ అయిన గుండం సూర్యప్రకాశ్‌రెడ్డి అయనను కలిసి శాలువ కప్పి సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు.

## రుణాల మంజూరు కోసం
## దరఖాస్తు చేసుకోవాలి..కమీషనర్

**ఎమ్మిగనూరు, ఆగష్టు 09 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి స్వనిధి యోజన, జగనన్న తోడు పథకాల కింద రుణాల మంజూరు కోసం చిరు వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమీషనర్ గంగి రెడ్డి ఒ ప్రకటనలో తెలియచేశారు. ఎమ్మిగనూరు పురపాలక సంఘం నందు వీధి వ్యాపారస్తుల తోపుడు బండ్లు, కాలినడకన వ్యాపారం చేసుకునే వ్యక్తులు, చిన్న చిన్న వ్యాపారం చేసుకునే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రూ.10వేలు చొప్పున ఎమ్మిగనూరులో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రబ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చన్నారు. ఆర్హత గల చిరు వ్యాపారులు మునిసిపల్ కార్యాలయం నందు మెప్మా విభాగంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# డోన్ ప్రగతికి రాదారి

- డోన్‌లో రూ.6.5కోట్లతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి..
- మండుటెండలో 11 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన..
- కొత్తకోట గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యకేంద్రం,గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించిన ఆర్థిక మంత్రి..
- నా మట్టి-నా దేశం కార్యక్రమంలో భాగస్వామ్యమైన ఆర్థికమంత్రి బుగ్గన
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి పలికిన మంత్రి బుగ్గన..



రహదారి నిర్మాణ శిలాఫలాకాన్ని ప్రారంభిస్తున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

**డోన్,ఆగస్టు9,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గ కేంద్రం ప్రగతికి రాదారి అని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.మండలంలోని కొత్తకోట గ్రామం వద్ద జాతీయ రహదారి-44 నుంచి కొత్తబురుజు గ్రామం వరకు నిర్మించిన పంచాయతీరాజ్ రోడ్డును ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు.రూ.6.5 కోట్లతో రెండు విడతల్లో నిర్మించిన 11 కిలోమీటర్ల రోడ్డుపై మంత్రి స్థానిక ప్రజలతో కలిసి మండుటెండలో పాదయాత్ర చేశారు.ప్రారంభోత్సవానికి హాజరయ్యేందుకు వచ్చిన మంత్రి బుగ్గనకు కొత్తకోట,తిరునాంపల్లి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.పాదయాత్రలో భాగంగా రహదారి పొడవున నక్కవాగులపల్లి,తిరునాంపల్లి, చిన్నపూజర్ల గ్రామంలో స్థానిక ప్రజలతో ఆర్థికమంత్రి మమేకమయ్యారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి బుగ్గన రహదారి ప్రారంభోత్సవంలో భాగస్వామ్యమయ్యారు.కొత్తకోట గ్రామంలోని మండల ప్రాథమిక ఉన్నతపాఠశాలలో నిర్వహించిన నా మట్టి- నా దేశం కార్యక్రమంలో ఆర్థికమంత్రి పాల్గొన్నారు.జాతీయత, సమైక్యతా భావాన్ని ప్రజలలో స్ఫూర్తి రగిలించే కార్యక్రమంలో మంత్రి బుగ్గన ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కొత్తకోట గ్రామంలో రూ.17.5లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు.రూ.35లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి బుగ్గన ప్రారంభించారు. అందుకు సంబంధించిన శిలాఫలకాలను స్థానిక నాయకులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

**--కొత్తబురుజులో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబసభ్యు లకు మంత్రి బుగ్గన పరామర్శ...**

ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా తమ కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన డోన్ మండలంలోని కొత్తబురుజు గ్రామ బాధిత కుటుంబాలను ఆర్థికమంత్రి బుగ్గన స్వయంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.అధైర్యపడకండి నేనున్నానంటూ మంత్రి వారికి భరోసా ఇచ్చారు. ఇమాముల్ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి ఓదార్చారు.అనంతరం గుండెపోటుతో వారం క్రితం మరణించిన శ్రీకృష్ణదేవరాయరెడ్డి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు.పిల్లల చదువు వివరాలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామన్నారు.అంతకు ముందు తిరునాంపల్లిలోని వైఎస్సార్‌సిపి నాయకులు ఆలంకొండ గిడ్డారెడ్డిని ఆర్థికమంత్రి పరామర్శించారు.ఇటీవల గ్రామంలో జరిగిన మొహర్రం వేడుకల్లో ప్రమాదవశాత్తు అగ్నిగుండంలో పడిపోయి గాయాలపాలైన గిడ్డారెడ్డిని కలిసి క్షేమసమాచారంను మంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీరాములు,డోన్ మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ ఆర్.నారాయణ మూర్తి,డోన్ జడ్పీటిసి రాజ్‌కుమార్,సింగిల్‌విండో ఛైర్మెన్ తిరుమల్‌రెడ్డి,ఎంపిటిసి ఓసూరు జయమ్మ,కొత్తకోట గ్రామ సర్పంచ్ బసిరెడ్డి సుదర్శన్‌రెడ్డి,ఆర్డీఓ వెంకటరెడ్డి,తహశీల్దార్ విద్యాసాగర్,న్యాయవాది నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ పటిష్టత కోసం కృషి

### - బి టి నాయుడు

**కర్నూలు న్యూసిటీ, ఆగష్టు 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం కార్యచరణ ప్రకటించినట్లు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి టి నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆయన నియోజకవర్గ ఇంచార్జీలు ఆలూరు కోట్ల సుజాతమ్మ, ఆదోని కె మీనాక్షినాయుడు, మంత్రాలయం పి తిక్కారెడ్డి, పత్తికొండ కెయి శ్యాంబాబు, కోడుమూరు ఆకేపోగు ప్రభాకర్‌లు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు కీ.శే.నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం పార్టీ నిర్దేశించిన అజెండాపై చర్చించారు. ఇందులో ప్రధానంగా గ్రామ పంచాయితీ వార్డులకు,సర్పంచ్‌లకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో అన్నిస్థానాల్లో తెలుగుదేశం పార్టీ పోటచేసేందుకు నియోజకవర్గ ఇంచార్జీలు నిర్ణయాలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. బోగస్ ఓట్లు, అలాగే మార్పులు, చేర్పులకు సంబంధించిన వివరాలు బిఎల్‌ఓల ద్వారా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని వెళ్తున్నట్లు తెలిపారు. మహాశక్తి రథయాత్ర పేరుతో మీని మేనిఫెస్టోను ప్రకటించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో గత టిడిపి ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టుల సందర్శన, రోడ్ల గురించి ప్రజలకు వివరించేందుకు కార్యచరణ తయారుచేసు కోవాలన్నారు. ప్రతినెల తెలుగుదేశం పార్టీ నిర్వహించే సమావేశంలను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించేందుకు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.దీని ప్రకారం ప్రతినెల మొదటి సోమవారం పార్లమెంటు నియోజకవర్గాల ఇంచార్జీల సమావేశం,ప్రతిరెండవ మంగళవారం రాష్ట్ర పార్టీ, రాష్ట్ర అనుబంధ కమిటీల సాధికార కమిటి సభ్యుల సమావేశం, ప్రతి మూడవ వారం జిల్లా టిడిపి పార్టీ కమిటీ, మరియు అనుబంధ కమిటీ అధ్యక్షుల ప్రధాన కార్యదర్శుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశం అనంతరం పత్రికా వీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ఆదోనిలీగల్, ఆగస్టు09, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేమయని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలోని 40వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్గొని వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే కాలనీవాసుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఆప్యాయంగా అవ్వాతాత, అక్కాచెల్లెమ్మ అంటూ పలకరించి పథకాలు వచ్చాయాలేదా, పథకాలు రాకుంటే తనకు తెలియజేయాని సూచించారు. ముందుగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు అభిమానులు శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి వార్డు ప్రజలు తీసుకొచ్చారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికి నవరత్నాలు అందేలా చూస్తూ నిరుపేదలకు పథకాలను అందజేయడమే సీఎం ఉద్దేశ్యమన్నారు. ఎవరికి అందాయో లేదో తెలుసుకోవడానికే సీఎం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు, నాడు నేడు పనులు, విద్యాదీవెన, వసతి తదితర పథకాలను మూడేళ్లలోనే 90 శాతానికి పైగా ప్రవేశపెట్టి అందించిన ఘనత సీఎంకే దక్కిందన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, వైఎస్సార్సీపీ పట్టణాధ్యక్షులు బి.దేవా, చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, స్టేట్ డైరెక్టర్లు రేణుక, మంజుల, వార్డు కౌన్సిలర్ హిందు, వార్డు ఇన్‌చార్జి దుర్గప్ప, వైస్ చైర్మన్ నరసింహులు, ఎంఎంజీ గౌస్, తాయన్న, రహీం, రామ్‌లింగేశ్వర్, చంద్ర, భీరప్ప, మమ్మత్తుస్వామి, జులేఖ, శ్రీదేవి, అన్నపూర్ణమ్మ, శ్రీలక్ష్మి, బ్రహ్మీ, రఘు, అయ్యప్ప, ఆబు, చిన్న ఈరప్ప, శీన, లాల్‌బాషా, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రావణమాస ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు09,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో ఈ నెల 17 వ తేది నుండి సేప్టెంబర్ 15 వ తేది వరకు శ్రావణ మాసోత్సవాలు జరుగనున్న నేపధ్యాంలో భక్తుల సౌకర్యాలపై శ్రీశైలదేవస్థానం ఈఓ ఎస్. లవన్న క్షేత్రస్థాయిలో అదికారులతో కలిసి కలియతిరిగారు. లడ్డుప్రసాదాల విక్రయ కేంద్రాలు,అన్నప్రసాద వితరణ,ఎపార్కింగ్ ప్రదేశాలు, మరియు పలుచోట్ల గల శివగంగ జలప్ర సాద ప్లాంట్లను పరిశీలించారు. ఈక్రమంలోనే ఆయా విభాగాలకు చెందిన అదికారులకు తగు సూచనలు చేసారు.అన్ని ప్రాంతాల్లో అదికారులు అప్రమత్తంగా ఉండి సౌకర్యల కల్పనలో ఎక్కడ లోటులేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కన్నారు.ప్రతి భక్తునికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం అందరి బాధ్యత అన్నారు.ఈ పరిశీలనలో ఈఈ రామకృష్ణ,రెవిన్యూ విభాగం పర్యవేక్షకులు శివప్రసాద్,పారిశుధ్య విభాగం పర్యవేక్షకులు అయ్యన్న,ఇన్‌చార్జ్ డిఈ చంద్రశేఖరశాస్త్రి,శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్,ఏఈలు పాల్గొన్నారు.

## వాలంటీర్లు లేకుండా ఇంటింటి సర్వే జరగాలి



**ఆదోని రూరల్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** వాలంటీర్ సహాయం లేకుండ ఇంటింటి సర్వే మరియు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించాలని సబ్ కలెక్టర్,ఆదోని రిటర్నింగ్ ఆఫీసర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలు నందు ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం 2024కు సంబంధించి ఆదోని నియోజకవర్గంలోని అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు,మున్సిపల్ కమీషనర్,ఎన్నికల ఉప తహశీల్దార్లతో సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే మరియు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించాలని ఎటువంటి లోపాలకు తావివ్వకుండ 2024తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అవసరమైన మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024లో ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా భాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. గ్రామ/వార్డు వాలంటీర్లు ఎన్నికలకు సంబంధించిన ఏ విధమైన పనులలో పాల్గొనకుండ చర్యలు తీసుకోవాలని ఏఈఆర్‌ఓలకు ఆదేశించారు. ఏఈఆర్‌ఓలు వారి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు ఇంటింటి సర్వే మరియు సమ్మరీ రివిజన్-2024కి సంబంధించి శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. బూత్‌స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి అపోహలు ఉండకుండ అన్నిరకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించుకోమని సూచిస్తూ మీ ద్వారా వారికి మీ పర్యటన వివరాలు ముందస్తు సమాచారం ఇచ్చి వారు కూడా ఇంటింటి ఓటరు సర్వేలో భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఏజెంట్లు ఎంపిక చేసిన జాబితాను ఎన్నికల అధికారి కార్యాలయానికి సమర్పించాలన్నారు. ఓటరు నమోదు,తొలగింపులను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాతనే ఆమోదించాలన్నారు. ఎన్నికల కమీషన్ వారి ఆదేశాల మేరకు 18సం॥లు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని ఎవరు కూడా ఓటు హక్కు లేకుండ ఉండకూడదనే దృఢనిశ్చయంతో ట్రాన్స్‌జెండర్స్,సెక్స్ వర్కర్లు మొదలగు వారు ఓటర్లుగా నమోదు చేయవలసిందిగా ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్టోల్ రేషియో ప్రకారం 680నుండి 720వరకు ఎలక్టోల్ పాపులేషన్ రేటియో ఉండాలి కానీ ఆదోని నియోజకవర్గం ఎలక్టోల్ పాపులేషన్ రేటియో 845వరకు ఉందని నియోజకవర్గం నుండివెళ్లిపోయిన వారి ఓట్లు,మరణించిన వారి ఓట్లు తొలగించాలని వాటికి సంబంధించిన అన్ని వివరాలు సేకరించుకుని ఓటర్ల లిస్ట్ నుంచి తొలగించాలని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ వారి ఆదేశాలు తూ.చ తప్పకుండ పాటించాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి,అసిస్టెంట్ కమీషనర్ అనుపమ్మ,అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. జీవ వాయువును పొందండి

### :-ఎంఎల్‌ఏ బాలనాగారెడ్డి



మంత్రాలయం,ఆగస్టు 9,ప్రభాతవార్త:సమాజంలో ఉన్న ప్రతిఒక్కరు మొక్కలు నాటి జీవ వాయువైన ఆక్సిజన్‌ను ఉచితంగా పొందాలని ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.బుధవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి..నాదేశం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మండల పరిధిలో రాంపురం గ్రామంలోని సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్బంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం.లు పూర్తి అయిన సందర్బంగా ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ముందుగా ఎంఎల్‌ఏ శిలాఫలకం ఆవిష్కరించారు.అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.అమర వీరులకు వందనం చేశారు.దేశంకోసం ప్రాణాలను పణంగా పెట్టిన అమరులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,స్పెషల్ ఆఫీసర్ నారాయణమూర్తి,ఎంపిడిఓ మణిమంజరి,పిఆర్‌ఏఈ నరసింహులు,ఏపిఓ తిమ్మారెడ్డి,ఈసి శ్రీనివాసులు,ఏపిఎం జయశ్రీ,పంచాయతీ కార్యదర్శి ఇస్రత్‌భాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



**కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ప్రతిఒక్కరు గొప్ప నాయకులు కావాలని కలలు కంటూ వాటిని సాకారం చేసుకునే దిశగా తమను తాము మలుచుకోవాలని ఈచాంప్స్ విభాగం జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ లక్ష్మీ సూచించారు. స్థానిక మాధవనగర్‌లోని నారాయణ పాఠశాలలో ఏజిఎం రమేష్‌కుమార్ అదేశాల మేరకు బుధవారం ప్రిన్సిపాల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్వర్యంలో క్యాంపస్ నాయకత్వానికి మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరయిన శ్రీలక్ష్మీచేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన చేసి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒకవ్యక్తి తనలో నాయకత్వ లక్షణాలు ఉన్నాయో లేదో అంచనాల వేసుకోవాలని బలాలు బలహీనతలపై స్పష్టమైన అవగాహనతో ఉన్నపుడే మంచినాయకుడు అవుతారన్నారు. స్కూల్ క్లబ్ ఎన్నిక కొరకై హెడ్‌బాయి, హెడ్‌గర్ల్ కాకుండా అగ్ని త్రిశూల్, నాగ్ పృధ్విభాగాల సైతం ఎన్నికల్లో నాయకులను విద్యార్థులు రహస్య ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. మాకు ఎన్నికల్లో టీచర్, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు ఉత్సాహాన్నినింపారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ దుర్గ లక్ష్మీ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరీ, రాధలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు కార్యక్రమం

### :- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కర్నూలు రూరల్,ఆగష్టు 9,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని నందనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో వెంకాయపల్లె గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుధాకర్ హాజరయ్యారు. ఎమ్మెల్యే సుధాకర్‌కు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,సర్పంచ్ కె మాధురి,ఎంపిటిసి సుజాతమ్మ,స్థానిక వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. అలాగే మహిళలు కుంకుమబొట్టు పెట్టి సాదర స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రజాసమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ఎన్నికలప్పుడు మాత్రమే ప్రజలకు కనబడేవారని కానీ ఈ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజాప్రతినిధులు ఎప్పుడు ప్రజల్లోనే ఉండేలాగా ప్రభుత్వ కార్యక్రమాలు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నెహెమ్యా,మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు,ఆలయ పూజారులు ఎల్లరాజు,గార్గేయపురం వైసిపి మండల నాయకులు గోవర్ధన్,నాయకులు బజారి,మజీద్,నాగరాజు,సింగిల్‌విండో చైర్మన్ శేషిరెడ్డి,గోపాల్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతా ఎగతాళి....

### - నామినేషన్లు వేసిన ఇద్దరూ బైరెడ్డి సిద్దార్థరెడ్డి వర్గీయులు

**మిడుతూరు, ఆగస్టు09, ప్రభాతవార్త ;** బలనిరూపణ..... అధికార పార్టీ నాయకుల మధ్య బల నిరూపణ, సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కాదు. ప్రస్తుతం జరుగుతున్న వార్డు మెంబర్ల ఉప ఎన్నిక. ఇది పార్టీల మధ్య పోటీ కాదు, వ్యక్తుల మధ్య పోటీ. ఇది ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గీయుల మధ్య సై అంటే సై అంటూ బలనిరూపణకు వార్డు మెంబర్ల ఉప ఎన్నిక వేదిక అయ్యింది. మరోవైపు ఇదంతా నలుగురిలో ఎగతాళిగా మారింది. మండలకేంద్రమైన మిడుతూరులో వైకాపా మద్దతుదారులు 13వ మహిళా వార్డుమెంబర్‌కు ఉద్యోగం రావంతో ప్రస్తుతం యుఆర్ (మహిళ)కు రిజర్వ్ అయిన స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. అయితే మిడుతూరులో ఉన్న 14వ వార్డు మెంబర్‌లు వైకాపా తరపున గెలుపొందిన వారే. అయితే ఇప్పుడు 13వ వార్డుకు జరుగుతున్న ఉప ఎన్నికకు బుధవారం గ్రామ సచివాలయంలో అధికార పార్టీకి చెందిన మద్దతుదారులు ఇద్దరు మహిళలు పోటీగా నామినేషన్లను వేశారు. దీంతో పోటీ రసవత్తరంగా మారింది. అయితే ఏ ఎన్నికలైనా అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీల మధ్య పోటీ నెలకొంఉంది కానీ ఇక్కడ అధికార పార్టీకి చెందిన వారే ఎన్నికల బరిలో పోటీకి నువ్వా... నేనా అనే రీతిలో దిగారు. దీంతో పోటీ రసవత్తరంగా మారింది. ఆ వార్డులో దాదాపు 310 ఓట్లు ఉన్నాయి. మరోవైపు తెలుగుదేశం పార్టీ ఈ ఉప ఎన్నికల బరిలోకి దిగుతుందా లేదా అనేది ఇప్పటివరకు సస్పెన్స్ కొనసాగుతుంది. ఇక్కడ టీడీపీని కూడా తక్కువ అంచనా వేయడం అవివేకమే అవుతుంది. ఎందుకంటే టీడీపీకి ఉన్న ఓట్లు పెరిగాయా, తగ్గాయా.. అలాగే ఉన్నాయా అనే విషయం అంచనా వేయలేని పరిస్థితి. ఎందుకంటే ఇది పార్టీ గుర్తుతో పోటీ జరిగే ఎన్నిక కాదు. కావునా ఒకవేళ టీడీపీ పార్టీ ఉప ఎన్నిక బరిలోకి దిగితే, అధికార పార్టీకి చెందిన ఓట్లు ఇరువురు అధికార పార్టీ అభ్యర్థులు పంచుకుంటే మూడో వ్యక్తికి మేలు కలిగినట్లు టీడీపీలో గెలుపు ఆశలు చిగురించే అవకాశంలేకపోలేదనే విషయం పలువురు మధ్య చర్చ జరుగుతుంది. కనుక అధికార పార్టీ నాయకుల బల నిరూపణకు వేదికైన ఉప ఎన్నిక ఫలితాలు ఎటువైపు దారితీస్తాయో వేచి చూడాలి.

## రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు



**ఆదోని రూరల్,ఆగస్టు 9,ప్రభాతవార్త :** రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి మండలంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీ లు చేపట్టారు. మండల పరిధిలోని విరుపాపురం గ్రామంలో జడ్‌పి హైస్కూల్, అరెకల్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల(బాలి కల)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి విద్యార్థినీలతో ఫోర్టిఫైడ్ రైస్ యొక్క ఉపయోగం మరియు మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా..అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆహారం విషయంలో ఏవైన సమస్యలు ఉన్నాయా అని అడిగారు. అంతకుముందు పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏపి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డికి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పుష్పగుచ్చం అందచేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## విద్యారంగంలో విప్లవాత్మక మార్పు గర్వించదగ్గ విషయం

### :- ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ చితా విజయ్ ప్రతాప్‌రెడ్డి



**ఆస్పరి, ఆగస్టు 9,ప్రభాతవార్త :** విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పు తీసుకురావడం గర్వించదగ్గ విషయమని ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ చితా విజయ్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలో ఏపి ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. బిణిగేరి గ్రామంలో రేషన్ షాప్‌నం-4ను పరిశీలించి రిజిస్టర్‌ను చెక్‌చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పత్తికొండ సివిల్ సప్లై పాయింట్ నుండి రేషన్ షాపులకు ఇస్తున్న 50కేజీల బియ్యం బస్తాల్లో కేజీ నుండి 2కేజీల బియ్యం వరకు తక్కువగా వస్తున్నాయని డీలర్ సరస్వతి ఫుడ్ కమీషన్ దృష్టికి తీసుకురావడంతో పక్కనే ఉన్న సివిల్‌సప్లై డిపో మేనేజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపీట్ కారాదని సూచించారు. అలాగే అంగన్‌వాడి సెంటర్-4లో రికార్డులు తనిఖీ చేసి అంగన్‌వాడి టీచర్ రానితో మాట్లాడారు. చిన్నపిల్లలకు, గర్భిణిస్త్రీలు,బాలింతలకు పౌష్టికాహారం ఇస్తున్నారా..అంటూ లబ్దిదారులకు ఫోన్ చేసి విచారించారు. అనంతరం ఆస్పరిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేసి విద్యార్థుల కోసం వండిన మద్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూశారు. భోజనాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరసరఫరాల వ్యవస్థ రేషన్ డిపోల ద్వారా అందిస్తున్న సరుకులు,అంగన్‌వాడి కేంద్రాలు, హాస్టళ్లలో భోజన వసతిపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ లోటుపాట్లు సరిదిద్దుతున్నామన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు రూ.కోట్లు వెచ్చిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు,కార్యక్రమాల అమలులో అధికారులు పారదర్శకంగా జవాబుదారీతనంతో అవినీతికి తావులేకుండా పనిచేయాలన్నారు. రక్తహీనత,సూక్ష్మ పోషకాల లోపాలను అధిగమించేందుకు ఉపయోగపడే ఫోర్టిఫైడ్ బియ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రంగారెడ్డి,పత్తికొండ ఆర్డీఓ మోహన్‌దాస్,తహశీల్దార్ కుమారస్వామి,పిఓ వేణుగోపాల్,జిసిడిఓ సునీత,ఐసిడిఎస్ సిడిపిఓ నిర్మలాదేవి,సూపర్‌వైజర్లు సునీత,పద్మావతి,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోవిందురాజులు,రెవెన్యూ,ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## 3 రంగుల జెండా ముచ్చటైన జెండా

### -జాతీయ జెండాను తపాలా డివిజన్ ఎస్పీకి అందజేత



**నంద్యాల క్రైం, ఆగష్టు 9, ప్రభాతవార్త:** మూడు రంగుల జెండా ముచ్చటైన జెండాను బుధవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి జాతీయ జెండాను నంద్యాల తపాలా డివిజన్ అందజేసింది. ముందుగాన తపాలా డివిజన్ కార్యాలయం వారు మరా హృదపూర్వకంగా జిల్లా ఎస్పీకార్యాలయంలో సూపరింటెండెంట్ పార్వతీ, మార్కెట్ ఎగ్జిక్యూటర్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశం 77 స్వాతంత్ర దినోత్సవాల వేడుకలకు సిద్దమవుతుంది ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం హర్‌ఘర్‌తిరంగ 2.0 ప్రచార కార్యక్రమంలో భాగంగా పోస్టాఫీసుల్లో నేటి నుండి 15 వరకు త్రివర్ణ పతకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతిఇంటికి త్రీవర్ణ పతకాలు అందించేందుకు పోస్టాఫీసులు వేదిక కానున్నాయన్నారు. ప్రతికేంద్ర ప్రభుత్వ పోస్టాఫీసుల్లో రూ.25లకు జాతీయ జెండాను అందించనుంది. జాతీయ జెండాను పొందాలనుకున్నవారు డిపార్టుమెంట్ ఈపోస్టాఫీసు ద్వారా పొందవచ్చు లేదా ఈపోస్టల్ ద్వారా జాతీయజెండాను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. దగ్గరలోని పోస్టాఫీసులో ఆన్‌లైన్ విధానంలో పొందచ్చు ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రతిఇంటిపై త్రీవర్ణ పతకం ఎగరాలని కోరారు.

## కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**బేతంచెర్ల, ఆగస్టు9,ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్‌కు చెందిన డి.సోమశేఖర్(25)అనే వ్యక్తి కడుపునొప్పి తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ లింగమయ్య బుధవారం తెలిపారు.వివరాల మేరకు మృతుడు గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతూ నయంకాకపోవడంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వవైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.మృతుడికి భార్యతోపాటు ఒక కుమారుడు ఉన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరిక



**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్టు 09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు నియోజక వర్గ పరిధిలోని నందవరం మండలం టిడిపి నాయకుడు దేశాయ్ నెట్‌వర్క్ అధినేత అధ్వర్యంలో బుధవారం మాజీ శాసన సభ్యులు, టిడిపి రాష్ట్ర ఉపాక్ష్యులు బివి జయనాగేశ్వర రెడ్డి స్వగృహం నందు దాదాపు వందమంది వైసిపి నాయకులు టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నందవరం మండలానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు వివిధ వార్డుల నుండి వందలాధి మంది కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగింది. వీరికి మాజీ ఎమ్మెల్యే బివి పార్టీ కండువాలు కప్పి వారిని సాధారణంగా ఆహ్వానించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగనర సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి మాత్రం నిల్ అన్నారు. అభివృద్ధి జరగాలంటే ఒక్క టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.